


నేటి దినపత్రిక


# సూర్య

www.suryaa.com

అన్నమయ్య

పేజీలు 8

శనివారం | 21 జూన్ 2025

# పీఠం

## బాధితులకా.. భజన పరులకా...

2 లో

- సంస్థాగతంలో అయినా న్యాయం జరిగేనా,,,
- వైసీపీ హయాంలో కష్టపడ్డ వారికి ఊరట లభించేనా,,,
- పార్టీ లోనూ ఉనికి కోసం పోరాటాలా,,,
- కష్టపడ్డ వారికి గుర్తింపు లేకపోతే తిరుగుబాటు తప్పదా,,,
- అధిష్టానం ఆదేశాలు అబ్బర్వర్లు పాటిస్తున్నారా,,
- కొన్ని చోట్ల అబ్బర్వర్లు రాకపోవడానికి కారణమేమిటో?

తెలుగుదేశం పార్టీ ఈ పార్టీ పుట్టినప్పటి నుండి సామాన్య కార్యకర్తను కూడా గొప్ప నాయకునిగా తయారు చేసిన ఘనత తెచ్చుకుంది. అంటే టిడిపిలో కార్యకర్తకు అంత గౌరవం, బాధ్యత ఉంది. అందుకే టీడీపీ సంస్థాగత పదవులు అంటే నేటికి అంత గౌరవం. ప్రతి పక్షంలో ఉన్న అధికార పక్షం లో ఉన్న టిడిపి పదవులకు పోటా పోటీ ఉంటుంది. ప్రస్తుతం టీడీపీ అధికారం లో ఉండడం తో పార్టీ సంస్థాగత పదవుల భర్తీ కార్యక్రమం జోరుగా కొనసాగుతుంది. అయితే ప్రస్తుతం ఈ ఎన్నికలలో కొందరి తీరు తెలుగుతమ్ముళ్లకు ఆగ్రహం తెప్పిస్తుంది. మరి చూద్దాం అదేమిటో..




# రెవెన్యూ శాఖలో ఉత్తమ సేవలకు ప్రశంసలు

## -కలెక్టర్ నుండి ప్రశంస పత్రాల అందుకున్న నిఖిల్, నవీన్

**రాజంపేట, మేజర్ న్యూస్:** రెవిన్యూ డే సందర్భంగా రెవిన్యూ శాఖలో పనిచేస్తూ ఉత్తమ సేవలు అందిస్తున్న పలువురు ఉద్యోగులు అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి నుండి ప్రశంస పత్రాలు అందుకున్నారు. రాజంపేట సబ్ కలెక్టర్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న యు.నిఖిల్ తో పాటు పెనగలూరు మండలంలో సీనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న ఎస్.నవీన్ కూడా కలెక్టర్ నుండి ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెవెన్యూ డే సందర్భంగా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకోవడం ఎంతో ఆనందంగా ఉందని, ఈ ప్రశంసా పత్రంతో మరింత ఉత్సాహంగా రెవెన్యూ శాఖలో తమ విధులు నిర్వహించేందుకు బాధపడుతుందని వారు తెలియజేశారు. ప్రజలకు అందుబాటులో రెవెన్యూ సేవలు అందించేందుకు ఎల్లవేళలా కృషి చేస్తూ రెవెన్యూ శాఖ కు మంచి పేరు తెచ్చేందుకు కృషి చేస్తామని వారు తెలియజేశారు.

# రాజు విద్యాసంస్థల నూతన బ్రాంచ్ ప్రారంభం

- -రాజంపేటలో అట్టహాసంగా ప్రారంభమైన రెసిడెన్షియల్ స్కూల్
- - ప్రారంభించిన రాజు విద్యాసంస్థల చైర్మన్ చమర్తి లోకేష్ రాజు
- - హాజరైన రాజంపేట టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు
- -నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యం



2 లో

## ఘనంగా భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము జన్మదిన వేడుకలు

**- కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ నాయకులు**



**పీలేరు,మేజర్ న్యూస్ :** భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము జన్మదిన వేడుకలు కలికిరి పార్టీ కార్యాలయం నందు బీజేపీ గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు పిల్లస్వామి నాయక్ అధ్యక్షతన ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి జిల్లా ఉపాధ్యక్షులు పులి నరేంద్ర కుమార్ రెడ్డి,మదనపల్లి రూరల్ మండలాధ్యక్షులు తరిగొండ వెంకటరమణారెడ్డి,సీనియర్ నాయకులు వరదా రెడ్డి నారద రెడ్డి,కలికిరి మండల అధ్యక్షులు కుమార్ రెడ్డి,వాల్మీకిపురం మండల అధ్యక్షులు జాకీర్ హుస్సేన్,మండల ప్రధాన కార్యదర్శి విష్ణు చైతన్య,జిల్లా ఓబీసీ నాయకులు ఆలకుంట గణేష్ తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా పిల్లస్వామి నాయక్ మాట్లాడుతూ దేశ శాసన అధికారాల్లో రాష్ట్రపతి ప్రత్యేక ముద్ర అన్నారు.ప్రధాని నరేంద్ర మోడీతో కలిసి రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము దేశ అభివృద్ధికి బాటలు వేస్తున్నారని కొనియాడారు.భారతదేశ సమగ్రత,సార్వభౌమత్వాన్ని కాపాడడం కోసం రాష్ట్రపతి ఎంతో కృషి చేస్తారన్నారు.ద్రౌపతి ముర్ము రాష్ట్రపతిగా తన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తూ భారతదేశ కీర్తి ప్రతిష్టలను పెంపొందిస్తున్నారన్నారు.దేశ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న రాష్ట్రపతి ముర్ము ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## కనుల పండుగగా శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవం



**సుండుపల్లి మేజర్ న్యూస్:** అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం పింఛా ప్రాజెక్ట్ ఇరిగేషన్ ఆఫీసర్ నాగేంద్ర నాయక్, ఇరిగేషన్ అధికారి రాజవేలు, పింఛ ప్రాంత ప్రజల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సుండుపల్లి మండలం ముడుంపాడు గ్రామపంచాయతీ పింఛా ప్రాజెక్టు పైన వెలిసిన శ్రీశ్రీశ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి తిరుణాల మహోత్సవంలో భాగంగా శ్రీ సీతారాముల కళ్యాణాన్ని శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కళ్యాణ ఉత్సవంలో భాగంగా సీతమ్మ తల్లి వారి తరపున రాజవేలు, అనిత దంపతులు పెళ్లి పెద్దలుగా వ్యవహరించగా, రాములవారి తరఫున ఏ ఈ నాగేంద్ర నాయక్,కేజియా దంపతులు పెళ్లి పెద్దలుగా వ్యవహరించారు. ఈ కళ్యాణంలో అర్చకులు చంద్రశేఖర్ రవి కుమారుల మంత్రల ఉచ్చరణ నడుమ వేద మంత్రాల సాక్షిగా, మంగళ వాయిద్యాలతో భక్తులు పరవశించేలా సీతారాముల కళ్యాణం జరిగింది. ఈ కళ్యాణ ఉత్సవాన్ని తిలకించడానికి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సీతారాముల వారికి సదింపులు చదివించి సీతారాముల ఆశీస్సులను పొందారు.అనంతరం రఘునాథ్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం రాత్రి విద్యుత్ దీపాలంకరణలతో చాందిని బండ్లు వైభవంగా తిరిగాయి.

## వేటగాళ్ల ఉచ్చులో పడిన రైతు తీవ్రగాయాలు



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** వన్యప్రాణులను వేటాడేందుకు వేటగాళ్లు బిగించిన కరెంటు ఉచ్చులో పడి ఓ రైతు తీవ్రంగా గాయపడ్డాడు.శుక్రవారం వెలుగు చూసిన ఘటనపై అటవీ శాఖాధికారుల కథనం మేరకు వివరాలు. తంబళ్లపల్లె నియోజకవర్గం,పెద్దమండ్యం మండలం,దిగువపల్లికి చెందిన రైతు వి.శ్రీనివాసులు రెడ్డి (58) తన వ్యవసాయ పొలానికి వెళ్లాడు.పొలం గట్టుపైన వేటగాళ్లు తీసిన కరెంటు ఉచ్చులో పడి తీవ్రంగా గాయపడ్డాడు.కుటుంబీకులు గమనించి బాధితున్ని వెంటనే మదనపల్లె ప్రభుత్వాస్పత్రికి తరలించారు.పరీక్షించిన వైద్యులు ప్రథమ చికిత్స అనంతరం పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం తిరుపతికి రెఫర్ చేశారు.కేసు దర్యాప్తులో ఉంది.

## రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు



**పీలేరు మేజర్ న్యూస్:** పీలేరు కల్లూరు మార్గమధ్యంలో మోడల్ కాలనీ వద్ద ఈచర్ ద్విచక్ర వాహనం ఢీ కొన్న సంఘటన శుక్రవారం సాయంత్రం చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి కలికిరి వడ్డిపల్లికి చెందిన శ్రీనాథ్ తన ద్విచక్ర వాహనంపై కల్లూరు నుండి కలికిరికి వెళుతుండగా పీలేరు నుండి కల్లూరు వైపు పోవుచున్న ఈచర్ వాహనము ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో శ్రీనాథ్ కు తలకు బలమైన గాయాలయ్యాయి. వెంటనే శ్రీనాథ్ ను స్థానికులు 108 వాహనానంలో ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పీలేరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.





## రాజు విద్యాసంస్థల నూతన బ్రాంచ్ ప్రారంభం



**రాజంపేట,మేజర్ న్యూస్:** రాజంపేట పట్టణ పరిధిలో రాజు విద్యాసంస్థల నూతన బ్రాంచ్ అట్టహాసంగా ప్రారంభమైంది. రెసిడెన్షియల్ సౌకర్యంతో, అన్ని హంగులతో, ఆహ్లాదకర వాతావరణంలో శుక్రవారం రాజంపేట టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు చేతులు మీదుగా రాజు విద్యాసంస్థల చైర్మన్ చమర్తి లోకేష్ రాజు ఆద్వర్యం లో నూతన బ్రాంచ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆహ్లాదకరమైన వాతావరణం లో పిల్లలకు నాణ్యమైన విద్యను అందించేందుకు రాజంపేట పరిధిలో రెసిడెన్షియల్ సౌకర్యంతో రాజు విద్యాసంస్థల నూతన బ్రాంచ్ ను ప్రారంభించామని, కావున విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకుని బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని, అడ్మిషన్లు ప్రారంభం అయ్యాయని వారు తెలియజేశారు.తమ విద్యా సంస్థలో విద్యార్థులు సాధిస్తున్న మంచి ఫలితాలకు నిదర్శనం గా ఎంతో నైపుణ్యం గలిగిన అధ్యాపకులు ఉన్నారని,విద్యార్థుల భవిష్యత్తు కు భరోసా కల్పించేలా బోధన ఉంటుందని వారు తెలియజేశారు.

# పట్టం బాధితులుకా,,,భజన పరులుకా,,,

**అన్నమయ్య జిల్లా బ్యూరో,మేజర్ న్యూస్:** ఆనందంగా ఉన్నపుడు అందరూ వస్తారు,కష్టాలలో తోడుండే వారే నిజమైన వ్యక్తులు.ఇది రాజకీయాలలో అయినా,జీవితంలో అయినా ఒక్కటే.ప్రస్తుతం ఇదే డైలాగ్ తెలుగు తమ్ముళ్లు చెపుతున్నారు.ఎందుకంటే గత వైసిపి ప్రభుత్వంలో నిజమైన టిడిపి కార్యకర్తలకు అనేక అడ్డంకులు, కేసులు,బాధలు ఎదురయ్యాయి.అలాగే ఆర్థికంగా మానసికంగా చాలా మంది నష్టపోయారు.అయితే ఎన్నికల ముందర చాలా మంది నాయకులు టీడీపీ లో చేరడం ,టిడిపి అధికారం లోకి రావడంతో ప్రస్తుతం ఎక్కడ చూసినా పాత టిడిపి ,కొత్త టీడీపీ నాయకుల మధ్య కుమ్ములాటలు ఎక్కువయ్యాయి.కొత్తగా పార్టీ లోకి వచ్చిన నాయకులు తమతో పాటు పార్టీ లోకి వచ్చిన వారికి ప్రాధాన్యత ఇస్తూ పాత టిడిపి నాయకులను,కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేస్తున్నారనే ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి.టిడిపి ప్రతి పక్షంలో ఉన్నప్పుడు గాని,చంద్రబాబు జైలుకు వెళ్లినపుడు గానీ,కార్యకర్తలు బాధలు పడినపుడు గాని లేని నాయకులు ఇప్పుడు టిడిపి లో పుట్టినప్పటి నుండి ఉన్న నాయకులను గెంటేసే ప్రయత్నాలు చేస్తుండడంతో ఇప్పుడు సంస్థాగత ఎన్నికలు రసవత్తరంగా మారాయి.

**అధిష్టానం ఆదేశాలు అమలవుతాయా?**

గ్రామస్థాయిలో బలమున్నవారికే పదవులు కట్టబెట్టాలని ప్రతి మండలానికి అబ్జర్వర్లను నియమిస్తూ అధిష్టానం ఆదేశాలు ఇస్తే క్రింది స్థాయిలో మాత్రం అసలు అబ్జర్వర్లను వారి పని వారిని చేసుకొనివ్వకుండా నియోజవర్గ నాయకులు అడ్డుపడుతున్నారే ఆరోపణలు చాలా మండలాలలో ఉన్నాయి.తాము చెప్పిన వారి పేర్లు రాసి ఇవ్వాలని ఒత్తిడి పెడుతున్నారని పలువురు తెలుగు తమ్ముళ్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అసలైన తెలుగు తమ్ముళ్లకు పదవులు రాకుండా నిన్న గాక మొన్న పార్టీ లోకి వచ్చిన వారికి పదవులు కట్టబెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని,అసలైన కార్యకర్తలకు పట్టం కట్టకపోతే తిరిగి అధికారం లేకపోతే వచ్చిన వారు వెళ్ళిపోతారని,కానీ కార్యకర్తలు మాత్రం ఇక్కడే ఉంటారని,వలస పక్షులను నమ్ముకొని పై పై మెరుగులు చూసి మోసపోతే నిజమైన తెలుగు తమ్ముళ్లు ఇతర పార్టీల నుండి వచ్చిన వారి కింద పనిచేయాలంటే అనేక ఇబ్బందులు వస్తాయని,ఇప్పటికైనా అధిష్టానం ఆలోచించి పార్టీ కోసం కష్టపడే వారికి ప్రాధాన్యత కల్పించాలని పలువురు కోరుచున్నారు.

**అబ్జర్వర్లకు ఆసక్తి లేదా?**

కొన్ని నియోజకవర్గాలలో మండల అబ్జర్వర్లు కనీసం ఆ మండలాలకు వెళ్లేందుకు కూడా సుముఖంగా లేరు. ఎందుకంటే అక్కడ ఉన్న నియోజకవర్గ నాయకులు వచ్చి తాము చెప్పిన వారి పేర్లు రాసి సంతకాలు పెట్టి వెళ్ళమని చెబుతుండడంతో, ఇంత దానికి తాము రావడం వెళ్లడం ఎందుకని పలువురు అబ్జర్వర్లు అటువైపు వెళ్లకుండా మొఖం చాటేస్తున్నారు. ముఖ్యంగా కొన్ని నియోజకవర్గాల్లో కొన్ని మండలాలలో కొత్త పాత టిడిపి నాయకులు మధ్య పోటాపోటీ ఉండడంతో అసలు సంస్థాగత ఎన్నికలు లేకుండానే పదవులు పొందేలా కొందరు వ్యవహారాలు నడిపిస్తున్నారని పలు ఆరోపణలు ఉన్నాయి. అసలైన వారిని నమ్ముకోకుండా కొసరి వారిని నమ్ముకుంటే మాత్రం రాబోయే ఎన్నికల్లో టిడిపి బొక్క బోర్లా పడటం ఖాయం పలువురు తెలియజేస్తున్నారు. మరి చూడాలి.టిడిపి సంస్థాగత ఎన్నికలు పూర్తయిన తర్వాత ఎంత మంది తెలుగు తమ్ముళ్లు సంతోషంగా ఉంటారో,,,

## 29న రాజంపేటలో కృత్రిమ కాలు సదస్సు

**- వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి వెల్లడి**



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** చేతన ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో కృత్రిమ కాలు (ఆర్టిఫిషల్ లింబ్స్) కొరకు 2025 జూన్ 29వ తేదీన,సబ్ కలెక్టర్ఆఫీస్,ఆర్.యస్.రోడ్డు,రైల్వే స్టేషన్ రోడ్డు,రాజంపేట,అన్నమయ్య డిస్ట్రిక్ట్ నందు క్యాంప్ జరుగుతుందని వెలుగు సంస్థ సెక్రటరీ ఉదయ్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు.ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ క్యాంపు రోజున కాలు కొలతలు తీసుకొని పదిరోజులు తరువాత రూ.51 వేలు విలువ చేసే ఆధునిక వెయిట్ లెస్ కృత్రిమ కాలు ఉచితంగా అమర్చబడునన్నారు.కావలసిన వారు క్రింది వారికి ఈ రోజు నుండి ఫోన్ చేసి (కార్యాలయ పని వేళల్లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటలలోపు మీ పేరు నమోదు చేసుకోవాలన్నారు.మరిన్ని వివరాలకు అశోక్ 9014110325,సుబ్బయ్య 9966475742,లక్ష్మీదేవి 6304716822 ఆర్గనైజేషన్ బై చైర్మన్ సూలం లక్ష్మీదేవి,వికసిత్ ఫౌండేషన్,పొద్దుటూరు వై.యస్.ఆర్ కడప జిల్లా సంప్రదించాలన్నారు.ఈ అవకాశాన్ని అన్నమయ్య జిల్లాలో కృత్రిమ కాలు అవసరమైనవారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## కేశఖండన కార్యక్రమంలో పాల్గొన్న రాయలసీమ బూత్ కమిటీ అధ్యక్షులు భరత్ కుమార్

**ఓబులవారిపల్లె మేజర్ న్యూస్:** ఓబులవారిపల్లె మండలం లో కొత్త మంగంపేట నందు జరిగిన సువర్ణ రావు కుమారుడు బాలు కుమార్తెల కేశఖండన కార్యక్రమంలో పాల్గొన్న గుంతకల్లు డిఆర్సిసి సభ్యులు, రాయలసీమ బూత్ కమిటీ అధ్యక్షులు తల్లెం భరత్ కుమార్ రెడ్డి. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, గల్లా శ్రీనివాసులు ,గంగాధర్, కౌలూరు వంశీకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొని అబ్బాయిని ఆశీర్వదించడం జరిగినది.



సూర్య
www.suryaa.com
శనివారం
21 జూన్ 2025

## భాకరాపేటలో ద్విచక్ర వాహనాలు తనిఖీ



**సిద్ధవటం మేజర్ న్యూస్:** మండలంలోని కడప- చెన్నై జాతీయ రహదారి భాకరాపేట ఫారెస్ట్ చెక్ పోస్ట్ సమీపాన శుక్రవారం సాయంత్రం సిఐ బాబు విస్తృత వాహనాలు తనిఖీ చేపట్టారు ఈ సందర్భంగా సిఐ బాబు మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరూ హెల్మెట్ తప్పనిసరిగా వాడాలని ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని మీ ప్రాణాలు కాపాడుకొనుటకు కచ్చితంగా హెల్మెట్ ధరించాలని ఎవరైనా ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ లేకుండా వాహనం నడిపిన ఎడల వారిపై చట్ట ప్రకారం చర్యలు తప్పవని కావున ప్రతి ఒక్క ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో పోలీసులు పాల్గొన్నారు

## ఆంజనేయ స్వామి హుండీలో కానుకగా ముడి వజ్రం



**రాజంపేట, మేజర్ న్యూస్:** రాజంపేట పట్టణం లో ప్రసిద్ధిగాంచిన ఆంజనేయ స్వామి ఆలయంలోని శుక్రవారం హుండీలో ఓ అజ్ఞాత భక్తుడు ముడి వజ్రాన్ని కానుకగా సమర్పించాడు. ఈ విషయాన్ని రాజంపేట సమూహ దేవస్థానాల ఈఓ కొండారెడ్డి నిర్ధారించారు. హుండీ ఆదాయాన్ని గురు వారం లెక్కిస్తున్న సమయంలో 1.39.6 క్యారెట్ల వజ్రం ఉన్నట్లు ఈఓ తెలిపారు. భక్తుడు వజ్రం టెస్టింగ్ కార్డుతో పాటు ఓ లేఖను కూడా వేశార న్నారు. డైమండ్ తనకు దొరికిందని, దీనిని అమ్మలేక, ధరించలేక, వస్తువుగా తయారు చేసి ఇచ్చే శక్తిలేక హుండీలో వేసినట్లు, దీనిని ఉపయోగ పడేలా చూడాలని ఆశిస్తున్నట్లు ఆ లేఖలో రాసాడని ఈఓ చెప్పారు.

## టిడిపి సంస్థాగత ఎన్నికల గుర్రంకొండ పరిశీలకులుగా గుత్తికొండ త్యాగరాజు



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** పీలేరు నియోజకవర్గం,గుర్రంకొండ మండల తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికల పరిశీలకులుగా గుత్తికొండ త్యాగరాజు నియమితులయ్యారు. తంబళ్లపల్లి నియోజకవర్గం, ములకలచెరువు మండలానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి గుత్తికొండ త్యాగరాజును పీలేరు నియోజకవర్గం,గుర్రంకొండ మండల ఎన్నికల పరిశీలకులుగా నియమిస్తూ తెలుగుదేశం పార్టీ అధిష్ఠానం నిర్ణయం తీసుకుంది. ఈయన గత అనేక సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీలో క్రియాశీలకపాత్ర పోషిస్తున్నారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన గుత్తికొండ త్యాగరాజు తంబళ్లపల్లి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు.గత ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరిపల్లి జయచంద్ర రెడ్డి గెలుపు కోసం ఎంతో కృషిచేశారు.అనంతరం గుత్తికొండ త్యాగరాజు సంస్థాగత ఎన్నికల్లో గుర్రంకొండ మండలంలో టిడిపి క్లీన్ స్వీప్ చేసేందుకు శక్తి వంచన లేకుండా పనిచేస్తానని వెల్లడించారు. తనను గుర్రంకొండ మండల పరిశీలకులుగా నియమించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు,రాష్ట్ర ఐటీ,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్,పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి,తంబళ్లపల్లి నియోజకవర్గం టిడిపి ఇంచార్జి దాసరిపల్లి జయచంద్రా రెడ్డిలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.

## యోగ దినోత్సవం విజయవంతం చేయాలి - ఎంపీడీవో రాధాకృష్ణ



**నందలూరు మేజర్ న్యూస్:** జూన్ 21 న అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా శనివారం మండలంలోని అన్ని పంచాయతీ పరిది లో ఏర్పాటు చేసిన యోగాంధ్ర కార్యక్రమం ను విజయవంతం చేయాలని ఎంపీడీవో రాధాకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెల 21 వ తేది నుండి 114 వేదికలను ఏర్పాటు చేసి 114 మంది గురువులతో యోగ ఆసనాలు వేసే విధంగా ఏర్పాటు చేయడం జరిగింది అని అన్నారు. ఇందులో లో భాగం గా నేడు జరిగే అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా 114 వేదికలపై ఉదయం 6 గంటలకు యోగ కార్యక్రమం నిర్వహించే స్థలం వద్దకు చేరుకుని 6.30 గంటలకు యోగ ఆసనాలు చేయడానికి సిద్ధంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమం ప్రతి పంచాయతీ లో ఆయా కార్యదర్శులు ఆధ్వర్యంలో నిర్వహించాలని సూచనలు జారి చేశారు. ఎవరైనా గైహాజారు అయితే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## పేదల సంక్షేమానికి నిదర్శనం, తల్లికి వందనం : శాసనసభ్యుడు నల్లారి



**పీలేరు మేజర్ న్యూస్:** ఎన్నికల ప్రచార సభలలో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు కట్టుబడి నేడు అమ్మఒడి పథకాన్ని అమలు చేస్తూ 8745 లక్షల కోట్లు రూపాయలు విడుదల చేశారని ఇదే పథకం కింద పీలేరు నియోజకవర్గానికి సుమారు 20 కోట్ల రూపాయలు తల్లుల ఖాతారూపాయలు అయ్యాయని ఈ పథకం దేశ చరిత్రలో సరికొత్త అధ్యాయమని పీలేరు శాసనసభ్యుడు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి శుక్రవారం తెలిపారు. గత ప్రభుత్వం ఇంటిలోని ఒక విద్యార్థికి మాత్రమే అమ్మ ఒడి పేరుతో అమలు చేశారని , ప్రస్తుతం విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఇంటిలో ఎంతమంది ఉంటే అంతమందికి 15000 రూపాయలు చొప్పునఅందించి విద్యార్థులు వారి తల్లిదండ్రులకు పార్టీపై చంద్రబాబుపై భరోసా కల్పించారని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి కలిసి రాష్ట్రాన్ని అభివృద్ధి దిశలో పయనిస్తుంటే మాజీ ముఖ్యమంత్రి విమర్శలు చేయడం శోచనీయమని గతంలో ఆయన చేసిన అప్పులను తీర్చుకుంటూ పేద ప్రజల సంక్షేమానికి ప్రత్యేకించి మహిళలు ఆర్థికంగా ఎదుగుటకు ఉచిత రెండు గ్యాస్ కనెక్షన్లు నిరుపేద విద్యార్థులకు మెగా డీఎస్సీ నిర్వహణ, నిరుపేదల కోసం అన్నా క్యాంటీన్ల పునరుద్ధరణ మహిళలకు లక్ష కుట్టు మిషన్ల పంపిణీ, పి ఫోర్ కార్యక్రమం కింద పేదరికం నుండి విముక్తి చేయుటకు పథకాల అమలు దేశ చరిత్రలోనే ప్రథమమని ఆయన తెలిపారు. రాష్ట్రంలోని వారందరూ ఆరోగ్యంగా ఉండుటకు నేటి నుండి యోగా సాధన చేయుట ఆగస్టు 15 నుండి మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం రాయలసీమ అభివృద్ధికి విశాఖ కేంద్రంగా సౌత్ పోస్ట్ రైల్వే జోన్ కర్నూలు కడప జిల్లాలలో పారిశ్రామిక హబ్ చేయుటకు చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకొనుచున్నారు . ఇక పీలేరు నియోజకవర్గంలో మా అన్న నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 1000 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేయించారు. మదనపల్లి తిరుపతి రాయచోటి చిత్తూరు పట్టణాలకు పోటీగా నిలిచింది. మన రాష్ట్రంలో కోరుకొండలో మాత్రం సైనిక్ స్కూల్ ఉండేది. కేంద్ర మంత్రితో చర్చించి కలికిరిలో రెండవ సైనిక్ స్కూల్ ను మంజూరు చేయించాము. ఇతర రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు కూడా ఇక్కడికి వచ్చి చదువుకొనుచున్నారు. జెఎన్టియు ఇంజనీరింగ్ యూనివర్సిటీ, పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేశాం. సుమారు 100 కోట్ల రూపాయల విలువచేసే ప్రభుత్వ భూములను కాపాడము. కె.వి పల్లి మండలం జిల్లెల్ల మంద పంచాయతీలో పించా నదిపై బ్రిడ్జి నిర్మాణం సదుం రోడ్డులో బ్రిడ్జి నిర్మాణం, పాత బస్టాండు కొత్త బస్టాండ్ మధ్యలో రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం, కలికిరి కలకడ మధ్యలో మహల్ నదిపై ఓవర్ బ్రిడ్ నిర్మాణం చేశానని నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి తెలిపారు.

## సచివాలయ ఉద్యోగుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

- మునిసిపల్ కార్యాలయం ఎదుట నిరసన



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** గ్రామ,వార్డ్ సచివాలయం ఉద్యోగులకు బదిలీలు మరియు రేషనిలైజషన్ కోసం విడుదల చేసిన జీవో నెంబర్ -5ను రద్దు చేయాలనీ కోరుతూ శుక్రవారం మదనపల్లి మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట సచివాలయం ఉద్యోగులు నిరసనలు తెలియజేశారు.అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి సచివాలయం ఉద్యోగులు వినతిపత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా గ్రామ,వార్డ్ సచివాలయం ఎంప్లాయిస్ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు గుడి నాగరాజ మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ జీవో వలన సచివాలయం ఉద్యోగులకు ఇబ్బందిగా మారిందన్నారు.కావున ఈ జీఓను వెంటనే రద్దు చేయాలని కోరారు.ఈ ప్రక్రియ వలన సచివాలయం ఉద్యోగులు సొంత మండలం మరియు మున్సిపాలిటీలలో ఉద్యోగం చేయకూడదని నిబంధన ఉందని,దీని వలన సచివాలయం ద్యోగులకు చాలా ఇబ్బందిగా మారిందన్నారు,చిన్నస్థాయి ఉద్యోగులలైన మాకు తక్కువ జీతాలతో వేరే మండలంలో ఉద్యోగాలు చేయాలంటే ఇబ్బందిగా మారిందన్నారు.కావున మాకు సొంత మండలం,మున్సిపాలిటీలలోనే పోస్టింగ్స్ ఇవ్వాలని కోరారు.రేషనలైజషన్ ప్రక్రియ చేసిన తరువాతనే బదిలీలు చేయాలని కోరారు.రేషనైజషన్ అనేది ఎలా చేస్తారు,ఎవరిని చేస్తారనేది స్పష్టత లేకుండా జీవోను విడుదల చేశారని,దీని వలని సీనియారిటీ వాళ్ళకు నష్టం జరుగుతుందనీ తెలిపారు.దీని సవరించాలని కోరారు.రేషనలిజషన్ ప్రక్రియ తరువాత మిగులు ఉద్యోగులను ఎక్కడ నియమిస్తారో స్పష్టతనిచ్చిన తరువాతనే బదిలీలు చేయాలని కోరారు.జాయినింగ్ తేదీ నుండి సర్వీస్ ను పరిగణలోకి తీసుకోని రెండు నొషనల్ ఇంక్రిమెంట్లను ఇవ్వాలని కోరారు. ఆలస్యంగా ప్రొబేషన్ ప్రకటించినందుకు 9 నెలలు కాలానికి అరియర్స్ మంజూరు చేయాలని కోరారు.అందరికి ప్రమోషన్ ఛానల్ కల్పించా లని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సచివాలయం ఉద్యోగుల యూనియన్ నాయకులు విజకుమార్ రెడ్డి,శరత్ కుమార్ రెడ్డి,అభిషేక్, వినోద్ కుమార్,రాజారెడ్డి,హేమలత, నందిని,ఆనంద, మునిస్వామి, హరి,అధిక సంఖ్యలో సచివాలయం ఉద్యోగులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటిపై సోలార్ రూఫ్ టాప్ నిర్మించుకోండి : ఏడి గోవిందరెడ్డి

**ములకలచెరువు, మేజర్ న్యూస్:** ములకలచెరువు మండలంలోని కే జి ఎన్ కళ్యాణ మండపంలో శుక్రవారం విద్యుత్ శాఖ ఏడి గోవింద్ రెడ్డి, ఏఈ రామ లక్ష్మణ్ మండలంలోని విద్యుత్ వినియోగదారులకు ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజనతో ప్రయోజనాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏడి గోవిందరెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకం కింద రాయితీతో ఇంటిపైన సోలార్ రూఫ్ టాప్ నిర్మించుకొని విద్యుత్ ఆదా చేసుకోవచ్చని ఆయన వివరించారు.కనీసం 10 చదరపు మీటర్లు లేదా 100 చదరపు అడుగుల స్థలంలో ఒక కిలో వాట్ సామర్థ్యం కలిగిన సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. సూర్య ఘర్ ద్వారా పర్యావరణాన్ని కాపాడిన వారవుతామన్నారు. ఒక కిలో వాట్ కి రూ. 70 వేలు, 2 కిలో వాట్లకు రు 1 లక్ష చెల్లిస్తే సెంట్రల్ సబ్సిడి 30,000వేలు అందరికీ వర్తిస్తుంది, బీసీలకు అదనంగా స్టేట్ సబ్సిడీ 20,000 వస్తుందని,మండలంలో ఇప్పటికే 95 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారని వాటిలో ఏడు మంది రైతుల వి ప్రొసెస్ జరుగుతున్నది అన్నారు ఏడి వివరించారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది సిద్దయ్య, రెడ్డెప్ప, వేమా నారాయణ, శివ, కాశీఫ్,ద్వారస్వామి నాయక్, నరసింహా,సల్మాన్, నౌషాద్, కృష్ణ నాయక్, హరి నాయక్, షాద్ వల్లి, రైతులు సహదేవరెడ్డి,అజ్మత్ఖాన్, సుదర్శన్, పప్పుసాని శ్రీనివాసులు, రాము, ఎస్. రెడ్డెప్ప,శ్రీనివాస్లు,రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.



## సాయి ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో "యోగాంధ్ర"పై అవగాహన ర్యాలీ




**రాయచోటి రూరల్, మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలో శుక్రవారం నాడు శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం "యోగాంధ్ర"పై ప్రజలలో అవగాహన కల్పించేందుకు భారీ ర్యాలీను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గెస్ట్ ఆఫ్ హానర్గా విచ్చేసిన రాయచోటి ఆర్డీఓ శ్రీనివాసులు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ"అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయడానికి తమ భాగస్వామ్యాన్ని అందించాలి. యువత ఈ తరహా ఆరోగ్యకర కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలి" అని తెలిపారు. కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ"యోగ అనేది దివ్యమైన ఔషధం. ఇది మన జ్ఞానేంద్రియాలు, కర్మేంద్రియాలను నియంత్రించి, మనస్సును శుద్ధి చేస్తుంది. యోగ సాధన ద్వారా వాక్శుద్ధి, కర్మశుద్ధి లభిస్తాయి. దీన్ని అనుసరిస్తే ఉత్తమ వ్యక్తిత్వం మరియు మానసిక ప్రశాంతత సాధ్యమవుతాయి" అని వివరించారు. ర్యాలీ బస్టాండ్ సర్కిల్, కంసలి వీధి, ఠానా కూడలివద్దగా సాగి బంగ్లా సర్కిల్ వద్ద ముగిసింది. అనంతరం జాయింట్ కలెక్టర్ గారు విద్యార్థులతో ఆరోగ్య భారత్ సాధన కోసం ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు హరినాథ్ రెడ్డి, మొహమ్మద్, వాసవి యోగా కేంద్ర సభ్యులు కూనా కృష్ణదేవరాయులు, యోగా గురు సుదర్శన్, అర్చన విద్యాసంస్థల కరస్పాండెంట్ మదన్ మోహన్ రెడ్డి, వీఆర్ విద్యార్థులు, కళాశాల ప్రిన్సిపల్ డా. వి. బాలాజీ, వైస్ ప్రిన్సిపల్ డా. వి. వెంకటరమణ, విభాగాధిపతులు, అధ్యాపకులు, ఇతర కళాశాలల విద్యార్థులు, పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా గురువులకు వీడ్కోలు - పీలేరు జడ్పీ బాలికల పాఠశాలలో సన్మాన సభ



**పీలేరు మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా పీలేరు పట్టణంలోని అయ్యప్ప రెడ్డి కాలనీలో ఉన్న జడ్పీ ఉన్నత బాలికల పాఠశాలలో శుక్రవారం ఐదుగురు ఉపాధ్యాయులు బదిలీ అయ్యారు. జానం సుజాత (జీవశాస్త్రం), సంపూర్ణమ్మ (ఫిజికల్ డైరెక్టర్), శ్రీకళ (జీవశాస్త్రం), సౌజన్య (భౌతిక శాస్త్రం), విజయ కుమారి (సాంఘిక శాస్త్రం)లు ఈ పాఠశాలలో విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు కృషి చేసి, విద్యార్థుల అభివృద్ధిలో ప్రముఖ పాత్ర పోషించారు. వారు ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని వివిధ పాఠశాలలకు బదిలీ అయిన సందర్భంగా పాఠశాలలో ఘనంగా వీడ్కోలు సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయినీ ఫౌజియా బేగం అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ"ఈ ఉపాధ్యాయులు తమ విధుల పట్ల అపారమైన నిబద్ధతతో పని చేశారు. విద్యార్థుల చైతన్యానికి, శ్రద్ధకు, శాస్త్రీయ ఆలోచనలకు బలం చేకూర్చారు. గత విద్యా సంవత్సరం పదవ తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాలలో 92 శాతం ఉత్తీర్ణత సాధించడంలో వీరి పాత్ర అనన్యసాధారణం. వారి సేవలు పాఠశాల చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తాయి," అని పేర్కొన్నారు. అనంతరం బదిలీ అయిన ఉపాధ్యాయులకు శాలువాలు కప్పి, గంధం పూసి,పూలమాలలతోఘనంగాసన్మానంనిర్వహించబడింది. బహుమతులు అందజేసి వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల బోధన సిబ్బంది ు శ్రీమతి వై. విజయ కుమారి, ఇంద్రాణి, స్వప్నలత, ప్రసన్న లక్ష్మి, ఉమ, దీప, గంగయ్య, రామరాజు, మరియు బోధనేతర సిబ్బంది హారిక, అంజమ్మ పాల్గొన్నారు. అలాగే ఇటీవలే పాఠశాలకు బదిలీపై వచ్చిన ఉపాధ్యా యులు రేణుక, మనోరంజని, సుబ్రహ్మణ్య కుమారి, నాగరాణి, వసంత, లోకనాథ రెడ్డి లకు ఉత్సాహంగాస్వాగతంపలికారు. వీడ్కోలు సభలో విద్యార్థినీ విద్యార్థులు తమ భావోద్వేగాలను వ్యక్తపరి చారు. "ఇన్నాళ్లుగా మమ్మల్ని ప్రేమతో బోధించిన ఉపాధ్యాయులు వెళ్లిపోతుండటం బాధగా ఉంది," అంటూ కొందరు విద్యార్థులు కన్నీరు కార్చారు. ఉపాధ్యాయుల పట్ల ఉన్న గౌరవం, ప్రేమను వారు తళుకుబట్టించారు. కార్యక్రమం ముగింపులో బదిలీ అయిన ఉపాధ్యాయులు కూడా తమ అనుభవాలను పంచుకుంటూ, పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు సహచర ఉపాధ్యాయుల పట్ల తమ హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# మనందరి పంతం – మలేరియా అంతం

**కేవిపల్లి మేజర్న్యూస్ :** దేశంలో మలేరియాను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ చేయూతనివ్వాలని కంభంవారి పల్లి మండలం గర్నిమిట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ రేష్మ పేర్కొన్నారు. మలేరియా నివారణ మాసోత్సవాలలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో ఆమె మాట్లాడుతూ మలేరియా ఆడ అనాపిలస్ దోమకాటు వలన వస్తుందని, సాధారణంగా జూన్ నెల నుండి అక్టోబర్ నెల మధ్యకాలంలో ఎక్కువగా వ్యాప్తి చెందుతుందని తెలియజేశారు. రోజు విడిచి రోజు జ్వరం రావడం, వణుకుతో కూడిన చలి జ్వరం మరియు చెమటలు పట్టుట, తలనొప్పి, ఒంటి నొప్పులు, రక్తహీనత లాంటివి మలేరియాలోలక్షణాలని,ఎవరైనాఎలాంటిజ్వరంతోనైనా బాధపడుతున్నచో సమీప ఆరోగ్య కేంద్రానికి వెళ్లి వ్యాధి నిర్ధారణ కొరకు రక్త పరీక్ష చేయించుకోవాలని సూచించారు. వైద్యురాలు డాక్టర్ అర్చన మాట్లాడుతూ దోమకాటుకు గురి కాకుండా దోమతెరలు వాడాలని, ఇంటి ద్వారాలకు, కిటికీలకు మెష్ బిగించాలని, ఇంటి లోపల బయట నీటినిల్వలు లేకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు. నీటి తొట్టెలను వారానికి ఒకసారి ఖాళీ చేసి ఆరబెట్టి మళ్లీ తాజా నీరు




నింపుకోవడంద్వారాదోమలార్వాలనునిర్మూలించవచ్చునని తెలియజేశారు. ఇంటి ఆవరణలో తాగేసిన కొబ్బరి బొండాలు, వాడి పడేసిన టైర్లు,వాడకంలోలేని రోళ్ళు ఉంచరాదని, ఇంటిపై వాటర్ ట్యాంకులకు మూతలు బిగించాలని, గాలి గొట్టాలకు ఇనుప జాలీలు బిగించాలని, దోమతెరలు వాడాలని సూచించారు. కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్అధికారిముజీబ్భాషా,సామాజికఆరోగ్యఅధికారిణి భాగ్యలక్ష్మి, పబ్లిక్ హెల్త్ నర్స్ రమాదేవి, సూపర్ వైజర్స్ రుక్మిణి, పురుషోత్తం, హెల్త్ అసిస్టెంట్స్ వెంకటరత్నం, రహీన బేగం, ఫార్మసిస్ట్ రమణి, ల్యాబ్ టెక్నీషియన్ స్వర్ణలత ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## 11 సంవత్సరాల సుపరిపాలన సందర్భంగా వికసిత్ భారత్ సంకల్ప సభ

– మండల అధ్యక్షులు ముక్క రూపేష్ రెడ్డి




**ఓబులవారిపల్లె మేజర్న్యూస్ :** ఓబులవారిపల్లి మండలం కొర్లకుంట గ్రామంలో భారతీయ జనతా పార్టీ జాతీయ రాష్ట్ర కార్యాలయ సూచన మేరకు, మన ప్రియతమప్రధానినరేంద్రమోడీ 11 సంవత్సరాల సుపరిపాలన సందర్భంగా "వికసిత్ భారత్ సంకల్ప సభ" నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్, రాష్ట్ర మైనార్టీ మోర్చా ఉపాధ్యక్షులు షబ్బీర్ అహ్మద్, జిల్లా కో కన్వీనర్ తోట శ్రీనివాసులు, జిల్లా కో కన్వీనర్పులపత్తూరిరామసుబ్బారెడ్డి, మండల అధ్యక్షులు ముక్కా రూపేష్ రెడ్డి, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## యోగా శిక్షణ కార్యక్రమం : హాజరైన ప్రభుత్వ అధికారులు




**ఓబులవారిపల్లె మేజర్న్యూస్ :** ఓబులవారిపల్లి మండలంమంగంపేట గ్రామ సచివాలయంలో యోగా శిక్షణా కార్యక్రమం. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని భారత ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగా శిక్షణా కార్యక్రమం ప్రభుత్వ ఉద్యోగులలో, ప్రజా ప్రతినిధులలో ,ప్రజలలో యోగా పట్ల అవగాహన పెంచుతూ అందరినీ భాగస్వామ్యులను చేస్తూ చేపట్టిన ఈ కార్యక్రమం సఫలీకృతం అయినది.

## గజ్జల ఓబులరెడ్డి పార్థివదేహానికి శ్రద్ధాంజలి ఘటించిన చమర్తి

**ఒంటిమిట్ట,మేజర్న్యూస్ :** ఒంటిమిట్ట మండలం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గజ్జల నరసింహారెడ్డి సోదరుడు గజ్జలఓబులరెడ్డిగురువారంరాత్రి హఠాన్మరణం చెందడం జరిగినది. నేడు శుక్రవారం గజ్జల ఓబుల రెడ్డి మరణ వార్త తెలుగుదేశం పార్టీ నాయకులు ద్వారా సమాచారం తెలుసుకొని రాజంపేట టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు ఒంటిమిట్ట మండలం పెన్న పేరూరు నందు చేరుకొని వారి పార్థివదేహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించడం జరిగినది. అనంతరం ఆయన మాట్లాడుతూ వారి వారి కుటుంబ సభ్యులకు వారి సోదరులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు టిడిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.



# విద్యార్థుల సౌకర్యార్థం బస్ సర్వీస్ ప్రారంభం

రాయచోటి నుండి మోటకట్ల హైస్కూల్ బస్సు సర్వీస్ ప్రారంభించిన టిడిపి నాయకులు



**సంబేపల్లి మేజర్‌న్యూస్:** మోటికట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల సౌకర్యార్థం రాయచోటి నుండి మోటకట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు నూతన బస్ సర్వీస్ ను మోటకట్ల హైస్కూల్ నందు శుక్రవారం తెదేపా నాయకులు శివ ప్రసాద్ రెడ్డి చప్పిడి పద్మజ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన సర్వీస్ ఉదయం 7 గంటల 45 నిమిషాలకు రాయచోటి నుండి ప్రారంభమై వయా నారాయణరెడ్డిపల్లి, ఎన్టీఆర్ కాలనీ, ముదినేని వడ్డేపల్లి మీదుగా మోటకట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వరకు ఉంటుందన్నారు. విద్యార్థులకు ఎటువంటి అడ్డంకులు లేకుం డా చదువుకునేందుకు కూటమి ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందన్నారు. అడిగిన వెంటనే బస్సు సౌకర్యం కల్పించిన మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిగారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. పాఠశాలను దత్తత తీసుకున్న డైట్ సీనియర్ లెక్చరర్ మడితాటి నరసింహారెడ్డి మాట్లాడుతూ ఈ పాఠశాలకు నారాయణరెడ్డిపల్లి, ఎన్టీఆర్ నగర్, ముదినేని వడ్డేపల్లి తదితర ప్రాం తాల నుండి విద్యార్థులు రావడం జరుగుతూ ఉందన్నారు. వీరందరికీ బస్ పాస్ లు జారీ చేసినప్పటికీ బస్సు సౌకర్యం లేకపోవడం వల్ల ప్రమాదకరంగా ఆటోలలో ప్రయాణించవలసి వచ్చేదన్నారు. అంతేకాక తగిన రవాణా సౌకర్యం లేకపోవడం వల్ల చాలామంది విద్యార్థులు ముఖ్యంగా బాలికలు డ్రాప్ అవుట్స్ అవుతున్నారన్నారు. విద్యా హక్కు చట్టం ప్రకారం డ్రాప్ అవుట్స్ తగ్గించడానికి బడి ఈడు పిల్లలందరిని టిసిలు లేకపోయినా పాఠశాలలో చేర్చుకుంటా మన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చప్పిడి పద్మజ, పంచాయతీ సెక్రెటరీ సురేష్, పేరెంట్స్ కమిటీ చైర్మన్ పెంచలమ్మ, గ్రామ నాయకులుఅమర్నాథ్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ సేవలతోనే గుర్తింపు

బదిలీపైవెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం - ప్రధానోపాధ్యాయులు సుంకర రామకృష్ణ వెల్లడి



**సంబేపల్లి మేజర్‌న్యూస్:** ఉపాధ్యాయులు విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించినప్పుడే వారికి సమాజంలో గుర్తింపు లభిస్తుందని సంబేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుంకర రామకృష్ణ తెలిపారు. పాఠశాల నుండి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు శుక్రవారం పాఠశాలలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల వృత్తి ఎంతో పవిత్రమైనదని దానిని సక్రమంగా నిర్వర్తించినప్పుడే విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తుందన్నారు. సంబేపల్లి ఉన్నత పాఠశాల అభివృద్ధికి, విద్యాభివృద్ధికి కృషి చేసిన ఉపాధ్యాయుల సేవలు మరువలేమన్నారు. పాఠశాలకు వారు అందించిన సేవలను విద్యార్థులు వారి తల్లిదండ్రులు గుర్తుంచుకుంటారన్నారు. అనంతరం పాఠశాల నుండి బదిలీపై వెళ్లిన ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి, చంద్రశేఖర్ ఉపాధ్యాయులు సుజాతాబాయి, జోసఫ్, రామయ్య, ఉమాదేవి, నబి సాహెబ్, రాపూరి సుజాతలను దుశ్శాలువులతో, పూలమాలలతో జ్ఞాపికలను ఇచ్చి ఘనంగా సత్కరించారు. పాఠశాలలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన 7 మంది ఉపాధ్యాయులను సాదరంగా ఆహ్వానించి సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాసులు, పేరెంట్స్ కమిటీ చైర్మన్ రెడ్డి రాణి, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రీ సర్వే గ్రామ రైతులకు జాయింట్ పట్టాలపై మరో అవకాశం

- తహసిల్దార్ సుబ్రహ్మణ్యం రెడ్డి



**సంబేపల్లి మేజర్ న్యూస్:** మండలంలోని రీ-సర్వే పూర్తైన గ్రామాలలో వెబ్ ల్యాండ్ 2లో జాయింట్ పట్టాదారులుగా నమోదైన భూమి యజమానులు తమ జాయింట్ ఎల్‌పిఎం నెంబర్లు విడగొట్టుకోవడానికి మరో అవ కాశం కల్పించినట్లు తహశీల్దార్ సుబ్రహ్మణ్యం రెడ్డి తెలిపారు. శుక్రవారం తాహశీల్దార్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రీ సర్వే పూర్తయిన గురిగింజకుంట, గుట్టపల్లి, గున్నికుంట్ల, నారాయణరెడ్డిపల్లి, రౌతు కుంట, సంబేపల్లి గ్రామాలలో జాయింట్ యజమానులు వారి భూములను విభజన చేయుటకు గతంలో ప్రభుత్వం నిర్దేశించిన 500 రూపాయల రుసుమును పూర్తిగా మినహాయించి నట్లు తెలిపారు. ఉచితముగా ఈ సేవను పొందుటకు అవకాశము కల్పించారన్నారు. నామమాత్రపు దరఖాస్తు రుసుము కింద 50 రూపాయలను గ్రామ సచివాలయము నందు చెల్లించి జూన్ 30వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని జాయింట్ పట్టాదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వసంక్షేమ పథకాలైన అన్నదాత సుఖీభవ,తల్లికి వందనం, ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకములకు అర్హులవుతారన్నారు. అన్నదాత సుఖీభవ పథకము వలన ఇబ్బంది పడుతున్న రైతులు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకుంటే ప్రాధాన్యత ఇవ్వబడుతుందన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులు ప్రజల పట్ల స్నేహపూర్వకంగా మెలగాలి

- మదనపల్లి డిఎస్పి మహేంద్ర వెల్లడి - డిజిటల్ అసిస్టెంట్ దాడిలో గాయపడ్డ వారికి పరామర్శ



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ ఉద్యోగులు ప్రజల పట్ల స్నేహపూర్వకంగా మెలగాలని మదనపల్లి డి.ఎస్.పి మహేంద్ర పేర్కొన్నారు.తల్లికి వందనం సమాచారం అడిగిన ప్రజలపై దురుసుగా ప్రవర్తించిన గుమ్మసముద్రం డిజిటల్ అసిస్టెంట్ బాబా ఫక్రుద్దీనుపై బి.కొత్తకోట పోలీస్ స్టేషనులో ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ మరియు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే.ఎస్సీ,ఎస్టీ కేసుపై డిఎస్పి మహేంద్ర శుక్రవారం గుమ్మసముద్రం సచివాలయానికి విచ్చేసి బాధితులను మరియు గ్రామ ప్రజలను డిజిటల్ అసిస్టెంట్ కులాన్ని కించపరుస్తూ దాడి చేశారన్న విషయాన్ని గ్రామ ప్రజలను విడివిడిగా విచారణ చేసి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా డిఎస్పిమహేంద్రమాట్లాడుతూప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు సేవకులు అన్నారు.ప్రజలకుఅవసరమైనసమాచారాన్ని,వారి సమస్యలను పరిష్కరించడం ఉద్యోగుల బాధ్యత అన్నారు.సమస్యలతో కార్యాలయాలకు వచ్చే ప్రజలపై దురుసుగా ప్రవర్తించడం,దాడి చేయడం చట్టరీత్యా నేరమన్నారు.బాధితులకుఅన్నివిధాలన్యాయంచేస్తామని హామీ ఇచ్చారు.డీఎస్పీ వెంట బి.కొత్తకోట సిఐ జీవన్ గంగానాథ్ బాబు,టిడిపి నాయకుడు మనోహర్ నాయుడు,సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# తాహసిల్దార్ పీర్ మున్ని ఆధ్వర్యంలో ఘనంగా రెవెన్యూ దినోత్సవము



**రాజంపేట, మేజర్‌న్యూస్:** రాజంపేట తహసీల్దారు వారి కార్యాలయం నందు శుక్రవారం రెవెన్యూ దినోత్సవము సందర్భంగా రెవెన్యూ డిపార్ట్మెంట్లో సుదీర్ఘకాలం పనిచేసి రిటైర్ అయిన నల్లబోతుల ఈశ్వరయ్య రిటైర్డ్ డిఆర్ఓ, పివి రమణ రిటైర్డ్ తహసీల్దారు, నక్క సాయి ప్రసాద్ రిటైర్డ్ విఆర్ఓ మరియు హస్తవరం వెంకటయ్య రిటైర్డ్ విఆర్ఓ లకు సన్మానం చేయడం జరిగింది. అందులో భాగంగా వారి వారి అనుభవాలను తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో తహసీల్దారు పీర్ మున్ని మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ శేషం రాజుసీనియర్ అసిస్టెంట్ కుమార్ స్వామి, మండల సర్వేయర్ మండలంలో పనిచేస్తున్న వీఆర్వోలు గ్రామ సర్వేయర్లు, వీఆర్ఏలు కార్యాలయ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## బదిలీపై వెళ్లిన పంచాయతీ కార్యదర్శికి ఘన సత్కారం



**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** సిద్ధవటం మండలం పెద్దపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి కార్యదర్శిరాజేష్‌బదిలీపైచెన్నూరు మండలానికి బదిలీ కావడంతో శుక్రవారం పెద్దపల్లి గ్రామపంచాయతీ సచివాలయం నందు సచివాలయ సిబ్బంది ఘన సత్కారం చేశారు ఈ సందర్భంగా శుక్రవారం సచి వాలయ కార్యదర్శి రాజేష్ మాట్లాడుతూ భాకరాపేట సిద్దవటంగ్రామాల్లో పంచా యతి సెక్రటరీగా విధులు నిర్వహించి బదిలీపై చెన్నూరు మండలానికి బదిలీ కావడం జరిగిందని ప్రతి ప్రభుత్వ ఉద్యోగి, బదిలీ తప్పదని మరోసారిఅవకాశముంటే తప్పకు ండాసిద్ధవటంమండలానికివస్తానని పెద్దపల్లి, సిద్ధవటం గ్రామాలలో ప్రజలు, గ్రామ సర్పం చులు గ్రామాలఅభివృద్ధికోసంపూర్తిగా సహకరించారని ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు గ్రామసర్పంచ్‌ప్రతినిధితుర్రాప్రతాప్ నాయుడు,వెల్ఫేర్‌అసిస్టెంట్,జిలానిభాష, హార్టికల్చర్ అసిస్టెంట్,ప్రేమ్‌సందీప్,ఇంజనీరింగ్ అసిస్టెంట్,మనీషా,డిజిటల్ అసిస్టెంట్, మృణాళిని, మహిళా పోలీస్, శ్రీలత, పాల్గొన్నారు

## కలకడ మండల రెవెన్యూ కార్యాలయంలో ఘనంగా రెవెన్యూ దినోత్సవం

**కలకడ,మేజర్‌న్యూస్:** మండలంలోని రెవెన్యూ కార్యాలయంలో రెవిన్యూ దినోత్సవాన్ని ఘనంగా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ అయినటువంటి మహేశ్వరి బాయ్ మాట్లాడుతూ జననం నుండి మరణం వరకు ప్రజా సేవలో రెవెన్యూ డిపార్ట్మెంట్ పనిచేస్తుందని ప్రభుత్వ రంగానికి సంబంధించిన అన్ని డిపార్ట్మెంట్లకు రెవెన్యూ శాఖ తల్లి లాంటిదని పేర్కొన్నారు. ఈ శాఖలో పని చేస్తున్నటువంటి అన్ని డిపార్ట్మెంట్లు కూడా రెవెన్యూ సమస్యలపై ఉన్నత స్థాయి అధికారుల ఆదేశాలు మేరకు ఎప్పటికప్పుడు రెవెన్యూ సమస్యలు పరిష్కరించబడతాయని ఆమె తెలిపారు. ప్రభుత్వ భూములు చెరువులు కాలువలు ఆక్రమించరాదని అలాంటి ఆక్రణదారులపై చర్యలు తప్పవని అలాంటి రెవెన్యూ సమస్యల పైన రైతులు గాని ఇతర పట్టాదారులు గాని రెవెన్యూ సమస్యలు ఏమున్న కార్యాలయంలో సంప్రదించాలనిఆమెకోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దారు, వీఆర్వోలు ఇతర కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు



# ఫ్యాక్షన్ రాజకీయాలను కూటమి ప్రభుత్వం సహించదు

**– మాజీ సీఎం జగన్ వ్యవహారశైలి ప్రజాస్వామ్యానికి ప్రమాదం – ప్రజలు ఛీకొట్టిన వైసిపి అధినేతకు బుద్ధి రాలేదు – రాజంపేట పార్లమెంట్ టిడిపి అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ వ్యాఖ్యలు**

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** వైఎస్ఆర్సిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వ్యవహార శైలి ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని,ఏపిలో శాంతి భద్రతల సమస్యలు తలెత్తేలా మాజీ సీఎం వివాదాస్పద యాత్రలు చేస్తున్నారని టిడిపి రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్.జే.వెంకటేష్ ఆరోపించారు.శుక్రవారం స్థానిక నిమ్మనపల్లి సర్కిల్ నందు పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య రాజ కీయాల్లో హింసకు స్థానం లేదన్నారు.వైసీపీ అధికారంలో ఉన్న ప్పుడుకమ్మ సామాజికవర్గాన్ని వేధించి ఇతర వర్గాలకు దూరం చేసి,నేడు ప్రేమ వలగ బోసిన ప్రజలెవ్వరు నమ్మరన్నారు. ఎపిలో కక్ష్య రాజకీయాలను రాష్ట్ర ప్రభుత్వం ఉపేక్షించదన్నారు.గతంలో ధర్మవరం పర్యటన లోను, హెలికాప్టర్ చెడిపోయిన సమయంలోను నిబంధనలకు వ్యతిరేకంగా, వేరే రూటులో వెళ్ళి వివాదాస్పదం చేశారని, పొగాకు రైతుల పరామర్శకు అనుమతి తీసుకుని అక్కడకు వేలాది




మందిని తరలించి శాంతిభద్రతల సమస్యగా మార్చి వివాదాస్పదం చేశారని,సత్తెనపల్లిలో బెట్టింగులో డబ్బులు పెట్టి ఆత్మహత్య చేసుకున్న వ్యక్తి విగ్రహ విష్కరణకు వెళ్లి ఇద్దరి మరణానికి కారణమయ్యారని ఆరోపించారు.వారిని కనీసం పరామర్శించకుండా వెళ్ళిపోయి మానవత్వాన్ని మంటకలిపారని నిప్పులు చెరిగారు.వైసీపీ అధికారంలోకి వస్తే గంగమ్మకు బలి ఇచ్చిన విధంగా రప్పా రప్పా నరుకుతాం అన్నట్టు ప్రదర్శించిన ఫ్లెక్సీ విషయాన్ని జగన్ దృష్టికి తీసుకువెళ్లిన దాన్ని సమర్ధించేలాగా మాట్లాడడం ఆయన ఫ్యాక్షన్ రాజకీయాలకు నిదర్శనమని విమర్శించారు.రాజారెడ్డి ఆలోచనతోరాజకీయాలు చేస్తేరాష్ట్రంలో ప్రజలు సమర్ధిం చరని హితవు పలికారు.గంజాయి,సారా బ్యాచులతో రాజ కీయాలుచేస్తేవిలువలు విశ్వసనీత ఉండదని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో ఇలాంటి యాత్రలకు ప్రభుత్వం అనుమతులు నిరాకరించాల న్నారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పాతబస్తీలో కర్ఫ్యూలో ఆందోళనలో ఉన్న ప్రాంతాన్ని నేడు ప్రశాంతంగా మార్చారంటేఆఘనతచంద్రబాబునాయు డుదేనని కొనియాడారు. అధికారం కోల్పోయిన జగన్మోహన్ రెడ్డి నిరాశ నిస్పృహలతో రాష్ట్రంలో శాంతిభద్రతల సమ స్యలు సృష్టించి లబ్ధిపొందాలని ప్రయత్నం చేసిన ప్రజలు నిన్నునమ్మబోరన్నారు.వైసిపినాయకుల తాటాకు చప్పులకు భయపడేది లేదని,తెలుగుదేశం పార్టీ, కార్యకర్తలు క్రమశిక్షణతో మెలగుతున్నారని,కార్యకర్తలమౌనాన్నిచేతగానితనంగా భావించవద్దని హెచ్చరిం చారు.ఇదే పద్ధతిలో ముందుకు సాగితే వైసిపీ పార్టీని అందరూ వీడి ఆఖరుకి ఓక్కడివే మిగిలిపోతావని స్పష్టం చేశారు.ఫ్యాక్షన్ రాజకీయాలను పెంచి పోషిస్తున్న వైయస్ఆర్సీపీని,ఆపార్టీఅధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డినిరాజకీయాల నుండి బహిష్కరించాలని డిమాండ్ చేశారు.ఇకనైనా జగన్మోహన్ రెడ్డి ఇలాంటి విధానాలు విడనాడి రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని సూచించారు. కార్యక్రమంలోటిడిపినాయకులునరసింహా రెడ్డి, మనోహర్ రెడ్డి,రామాం జులు,రామచంద్ర నాయుడులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ యార్డు స్థలాన్ని పరిశీలించిన పీలేరు మార్కెట్ యార్డ్ చైర్మన్ రామ్మూర్తి, తహశీల్దార్ వరప్రసాద్



**కేవిపల్లి మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా కె.వి పల్లి మండలం పింఛా రహదారి పక్కనున్న వ్యవసాయ రైతు మార్కెట్ యార్డ్ స్థలాన్ని పరిశీలించినపీలేరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ పురం రామ్మూర్తి, వైస్ చైర్మన్ పి సురేందర్ రెడ్డి, కె.విపల్లి మం డలం తహశీల్దార్ వరప్రసాద్, వీఆర్వో వెం కటరమణారెడ్డి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు కె.వి పల్లి మండలం, పంచాయతీలో నున్న రైతు మార్కెట్ యార్డ్ స్థలాన్ని పరిశీలించి మండలంలో ఉన్న రైతులకు అందుబాటులో కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని సందర్శించారు. అనంతరం అక్కడ ఉన్న స్థలాన్ని పరిశీలించి చుట్టూ ప్రహరీ గోడ నిర్మించి రైతులకు అన్ని విధాలుగా అందు బాటులో కార్యాలయం నిర్మించాలని మండలంలో ఉన్న రైతులకు సకాలంలో అన్ని విధాలుగా అండగా ఉంటూ ప్రభుత్వం తరఫున కార్యకలాపాలు చేపట్ట నున్నట్లు తెలిపారు.

## తహసీల్దార్‌ని కలిసిన ఏంఏఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజశేఖర్

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** రైల్వేకోడూరు తహసీల్దార్ ని మర్యాద పూర్వకంగా కలిసిన మాదిగ అభ్యుదయ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొమరాల రాజశేఖర్. ఈ కార్యక్ర మంలో నియోజకవర్గ అధ్యక్షులు బ్రాహ్మణపల్లి రామచంద్ర, రైల్వేకోడూరు మండల అధ్యక్షురాలు ఎద్దుల బాలచంగమ్మ, కమిటీ మెంబర్లు కోడూరు సుబ్రహ్మణ్యం, చేజర్ల వీరాస్వామి కోడూరు వెంకటరమణ తదితరులు పాల్గొని తాహసిల్దార్‌కి శుభాకాంక్షలు తెలియజేశారు.



# యోగాంధ్రను జయప్రదం చేయండి

**ఒంటిమిట్ట,మేజర్‌న్యూస్ :** ఒంటిమిట్ట ఎంపీడీవో సుజాత,తెలుగుదేశం పార్టీ మండల కార్యదర్శి బొబ్బిలి రాయుడు ఆధ్వర్యంలో ఈనెల 21 శనివారం ఉదయం ఒంటిమిట్ట కోదండ రామాలయం వద్ద జరగనున్న యోగాంధ్ర కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు జయప్రదం చేయాలనీ, ప్రపంచ యోగా దినోత్సవం కి బ్రాండ్ అంబాసిడర్ గా భారత



ప్రధాని నరేంద్ర మోడీ ఉన్నారనీ, వేగవంతమైన జీవన విధానంలో ప్రజలు తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేసి అనారోగ్యంలో పడుతున్నారని, ప్రపంచ యోగ దినోత్సవం యోగాంధ్రగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మక యోగ కార్యక్రమాన్ని చేపడుతున్నారనీ, నేడు ఒంటిమిట్టలో జరిగే యోగ కార్యక్రమానికి జిల్లా అధికారులు ఒంటిమిట్ట మండల ప్రభుత్వ అధికారులు హాజరు కానున్నారు యోగాంధ్ర కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ శ్రేణులు విరివిగా పాల్గొని జయప్రదం చేయాలని అధికారులు,నాయకులు కోరారు.





# పని గంటల పెంపుకు వ్యతిరేకంగా నిరసన

**– భవణ నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి – ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి సికిందర్**

**రాజంపేట, మేజర్ న్యూస్:** శుక్రవారం స్థానిక రాజంపేట సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహి ంచడం జరిగింది.ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి సికిందర్ , ఆటో వర్కర్ జిల్లా అధ్యక్షుడు నాగేశ్వరరావు.మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులు, కార్మికులు ఇకనుంచి 10 గంటల పని చేయాలని క్యాబినెట్ తీర్మానం చేసి జీవో జారీ చేయటాన్ని ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు. రాష్ట్రస్థాయి కార్మిక సంఘాలతో ఆ అంశాల పట్ల చర్చించకుండా ఏకపక్ష నిర్ణయాలు సరైనది కాదని తప్పుపట్టారు. ప్రపంచవ్యాప్తంగా కార్మికుల పోరాటాల ఫలితంగానే 8 గంటల పని విధానం అమలులోకి వచ్చిందని గుర్తు చేశారు. 8 గంటల పని విధానం అనేది శాస్త్రీయమైన ఆలోచన విధానమని ప్రభుత్వం పునరాలోచించాల్సిన అవసరం ఉందన్నారు. రోజుకి 24 గంటల్లో 8 గంటల పని, 8 గంటల కుటుంబ సేవలు, 8 గంటల నిద్ర




అనేది ప్రపంచ వ్యాప్తంగా కార్మికులు పోరాడి సాధించిన విజయమని ప్రభుత్వం గుర్తించాలన్నారు. బడా కార్పొరేట్ సేవల్లో తనమున కులైన రాష్ట్ర ప్రభుత్వం, కార్మికుల శ్రమను వారికి దోచి పెట్టేందుకు, వారికి లాభాలు అర్జించి పెట్టేందుకే 10 గంటల పని విధాన నిర్ణయమని విమర్శించారు. అదనపు గంటలు కూడా పని చేయవచ్చని, మహిళలు కూడా రాత్రులు డ్యూటీలో కూడా చేయవచ్చని నిర్ణయాలు చేయడమంటే కార్మికులను వెట్టి చాకిరి చేయించుకునే విధానానికి నెట్టివేయటమేనన్నారు. మళ్ళీ బానిస వ్యవస్థకు కార్మికులను బానిస బతుకులకు తీసుకుపోతారని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు .భవణ నిర్మాణ కార్మిక సంఘం బోర్డు పునరుద్ధరిస్తామని చెప్పిన హామీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో, ఆటో డ్రైవర్స్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు రమణ రాజంపేట ఏరియా భవన నిర్మాణ సంగం నరసింహా. పరంగారి సుబ్రమణ్యం . ఆటో డ్రైవర్ వర్కర్ ఫ్రిపరేషన్ నాయకులు సురేష్ .పెంచలయ్య .సాయి, వెంకటేశు, మల్లికార్జున ,మహేష్ ,మాతయ్య ,తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహం ధ్వంసం చేసిన కులన్మాదులను అరెస్టు చేయాలి

బాస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలకుంట శ్రీనివాసులు డిమాండ్

**కలకడ,మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ విగ్రహం ధ్వంసం చేసిన కుల ఉన్మాదాలను గుర్తించి వెంటనే అరెస్ట్ చేయాలని భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలకుంట శ్రీనివాసులు డిమాండ్ చేశారు. ఈయన నేడు స్థానిక బాస్ కార్యాలయం నందు పాత్రికేయులతో మాట్లాడుతూ కె. వి పల్లి మండలం, గర్నిమిట్ట పంచాయతీ ,మల్లారపు వాండ్ల పల్లె సమీపంలో నల్లగుట్ట క్రాస్ వద్ద గత ప్రభుత్వంలో దళితులకు ఇండ్ల నిర్మాణం కొరకు హౌసింగ్ కాలనీ ఏర్పాటు చేయడంతో కొంతమంది దళితులు ఇంటి నిర్మాణం కోసం పునాదులు వేసి ఆ కాలనీ ఆవరణంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని పెట్టి గత మూడు సంవత్సరాల నుంచి అంబేద్కర్ జయంతి, వర్ధంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించేవారు అని,18-6-2025 తేదీ అనగా బుధవారం రాత్రి గుర్తుతెలియని కుల ఉన్మాదులు అంబేద్కర్ విగ్రహం ధ్వంసం చేయడం చాలా బాధాకరం విషయమని, గతంలో కూడా కె. వి పల్లి మండల కేంద్రంలో ఉన్న డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ విగ్రహం చూపుడు వేలుసుకొంతమందిదుండగలు ధ్వంసం చేసిన సందర్భాలు ఉన్నాయని భారతదేశంలో ఉన్నటువంటి ఎస్సీ ,ఎస్టీ, బీసీ ,మైనార్టీ వర్గాల ప్రజలు అభివృద్ధికి నోచుకోక వివక్షత గురవుతున్న సందర్భంలో డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ తన బిడ్డల ప్రాణాలను సైతం లెక్కచేయ కుండా బహుజనుల కోసం భారత రాజ్యాంగాన్ని రాయడంతోనే ఈరోజు ఈ దేశంలో అన్ని వర్గాల ప్రజలు స్వేచ్ఛ, సౌభ్రాతత్వం, సమానత్వంతో రాజ్యాంగ ఫలాలు అనుభవిస్తున్నారని, ఎస్సీ ,ఎస్టీ ,బీసీ, మైనార్టీలు, మహిళలు నేడు సర్పంచ్ స్థాయి నుంచి ముఖ్యమంత్రి మరియు ప్రధానమంత్రి, రాష్ట్రపతి పదవుల్లో ఉన్నారంటే దానికి ప్రధాన కారణం భారత రాజ్యాంగమేనని కాబట్టి ప్రభుత్వ అధికారులు నల్లగుట్ట క్రాస్ లో ఆరాధ్య దైవం లిరాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ విగ్రహం ధ్వంసం చేసిన కుల ఉన్మాదులను త్వరగా గుర్తించి అరెస్ట్ చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అదేవిధంగా ప్రభుత్వ అధికార యంత్రాంగం ధ్వంసమైన అంబేద్కర్ విగ్రహం



స్థానంలో కొత్త అంబేద్కర్ విగ్రహాన్ని పునఃప్రతిష్ఠించాలని లేనిపక్షంలో త్వరలో రాష్ట్రస్థాయి లో ఉన్న కుల సంఘాల నాయకులతో సంప్రదించిచలోకె.వి. పల్లి పిలుపునిస్తామని హెచ్చరించారు.టి ఈ కార్యక్రమంలో బాస్ నాయకులు ముల్లంగి కృష్ణయ్య, గుండ్లూరు రవీంద్ర,ముల్లంగి గురవయ్య, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా సమగ్రాభివృద్ధికై జరిగే ఆందోళనను జయప్రదం చేయండి : సీపీఐ నాయకులు

**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** జిల్లా సమగ్రాభివృద్ధి కొరకు రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికి ,భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా సమితి పిలుపు మేరకు,జిల్లాలోని సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న ఆందోళన కార్యక్రమాల్లో భాగంగా ఈనెల 23వ తేదీ సోమవారం మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిపిఐ తంబళ్లపల్లె నియోజకవర్గపు కార్యదర్శి ఎస్.మనోహర్ రెడ్డి,ఏఐటియుసి మండల కార్యదర్శి జి.రఘునాథ్ ప్రజానీకానికి పిలుపునిచ్చారు.శుక్రవారం పీటీయం రోడ్డు నందు నిరసన కార్యక్రమానికి సంబంధించిన ప్రచార కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాగా ఏర్పడి ఇప్పటికి నాలుగు సంవత్సరాలు పూర్తి కావస్తున్న



కూడా ఇంతవరకు అన్నమయ్య జిల్లాలో ప్రవహించే నదీ జలాల ఆయకట్టు విషయాలు అయితే నేమి వరదల్లో కొట్టుకుపోయిన అన్నమయ్య ప్రాజెక్టు విషయంలో అయితే నేమి ఎటువంటి పురోగతి లేకుండా వెనుకబడి ఉన్నదని ఆవేదన చెందారు.అదేవిధంగా పరిశ్రమలు, వ్యవసాయం,ఉపాధి పనులు,విద్య,వైద్యం తదితర వాటిలో కూడా అవకాశాలు ఉన్నంత మేరకు కూడా మన జిల్లా అభివృద్ధికి నోచుకోలేదన్నారు.హంద్రీ-నీవా కాలువ పనులు పూర్తి చేసి ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా నీళ్లు వదిలి అనుబంధ చెరువులను నింపాలని,గాలేరు-నగరి కాలువ పనులు వెంటనే ప్రారంభించి పూర్తి చేయాలని,తెగిపోయిన అన్నమయ్య ప్రాజెక్టును వెంటనే పూర్తి చేయాలని,వెలిగల్లు,ఝరికోన ప్రాజెక్టుల కుడి-ఎడమ కాలువలు వెంటనే పూర్తిచేసి పూర్తి సామర్థ్యంతో త్రాగునీరు, సాగునీరు వదలాలని,కడప-బెంగళూరు రైల్వే లైన్ ను రాయచోటి,మదనపల్లి మీదుగా వెంటనే పూర్తి చేయాలని,మదనపల్లె చిప్పిలి సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు పనిని వెంటనే పూర్తిచేసి మదనపల్లికి త్రాగునీరు సమస్య లేకుండా చేయాలని,ఓబులవారిపల్లె-కృష్ణపట్నం రైల్వే లైనులో ప్యాసింజర్ రైలు నడపాలని, దక్షిణాది ఆంధ్ర రాష్ట్రంలో ప్రముఖ పర్యాటక కేంద్రం మదనపల్లె హార్సీ హిల్స్‌ను మరింత అభివృద్ధి చేయా లని,మామిడి, టమోటో,బొప్పాయి అధారిత పరిశ్రమలు జిల్లా వ్యాప్తంగా నెలకొల్పాలని,మదనపల్లిలోని మెడికల్ కాలేజీ నిర్మాణం పనులు వెంటనే పూర్తిచేసి ప్రభుత్వం ద్వారానే కళాశాల నడుపుతూ పేద విద్యార్థులకు సీట్లు కేటాయించాలని, మదనపల్లె బిటి కాలేజీని యూని వర్సిటీగా ప్రకటించి ప్రభుత్వంవెంటనేకోర్సులుపూర్తిగా నడపాలని, బి.కొత్తకోట ఆర్టీసీ డిపోను పునఃప్రారంభం చాలని తదితర డిమాండ్ల మీద జరుగుతున్న ఈ యొక్క నిరసన కార్యక్రమానికి అన్నిరాజకీయపార్టీలవారు,ప్రజాసంఘాలు,కుల సంఘాలు, జిల్లా అభివృద్ధి కోరుకునే ప్రతి ఒక్కరూ హాజరయి జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు ఎం.అష్రఫ్అల్లి,ఎస్.తంబయ్య శెట్టి,పి.నారాయణస్వామి,ఎం.గంగులప్ప,దుమ్ము బాబు, సోమశేఖర్,కిట్టన్న,మోదీన్ సాబ్ తదితరులు పాల్గొన్నారు.

# పని గంటల పెంపు ఉపసంహరించుకోవాలి

- ఎమ్మార్వో ఆఫీస్ వద్ద ధర్నా సిఐటియు

**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** టిడిపి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కూటమి డిప్యూటీ సీఎం, పవన్ కళ్యాణ్, జూన్ 4వ తేదీన, క్యాబినెట్ మీటింగ్ లో, ఎనిమిది గంటల పనిని, 10 గంటలకు పెంచుతూ, చేసిన నిర్ణయాన్ని ఉపసంహరిం చుకోవాలని, అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరులో, శుక్రవారం మధ్యాహ్నం తాసిల్దార్ కార్యాలయం వద్ద, సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి, ఎమ్మార్వోకి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ధర్నా నుద్దేశించి సిఐటియు జిల్లా అధ్యక్షులు, సిహెచ్ చంద్రశేఖర్ మాట్లా దుతూ, 139 సంవత్సరాల క్రితం కార్మికుల పోరాడి సాధించుకున్న, 8 గంటల పనిని, పెట్టుబడుదారుల లాభాలు దోపిడీ కోసం, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, లేబర్ కో డులు పేరుతో, 12 గంటలు, 10 గంటలు, పెంచడం, దుర్మార్గమని, ఇవి కార్మిక వ్యతిరేక ప్రభుత్వాలనే విమర్శించారు. పెట్టుబడుదారులకు, ఉత్పత్తి పెంచాలంటే,నిరుద్యోగులను, కొత్త ఉద్యోగులు కార్మికులు తీసుకోవాలి గానీ, పాత వారితోనే, పని గంటల పెంచి, పని చేయించడం అన్యాయం అన్నారు. తక్షణం రాష్ట్ర ప్రభుత్వంపెంచినపనిగంటలుఉపసంహ రించు కోవాలని, పాత చట్టపకారం ఎనిమిది గంటల పనిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రం ప్రవేశపెట్టిన, కార్మిక వ్యతిరేకలేబర్‌కోడులు రద్దు చేయాలన్నారు. అంగన్వాడిలు 11500 గౌరవ వేతనం తో, పనిచేసేవారికి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందడం లేదని, తల్లికి వందనం అమలుచేయకుండా,ప్రభుత్వ ఉద్యోగులుఅని కంప్యూటర్‌లో చూపిస్తుం దని,దీనివలన,వృద్ధాప్య, విడో, వికలాంగులపెన్షన్లురావడంలేద న్నారు. నిజంగాప్రభుత్వ ఉద్యోగులుఅయితే, ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చే అన్ని రకాల బెనిఫిట్స్ అమలు చేయాలని, లేదంటే, సంక్షేమ పథకాలు అన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేబర్ కోడులకు ,వ్యతిరేకంగా, కనీస వేతనాలుఅమలుచేయాలని,ప్రైవేటీకరణ ఆపాలని, కార్మిక చట్టాలు కాపాడాలని, జూలై 9న, సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో,సిఐటియు ఉపాధ్యక్షులు, లింగాల యానాదయ్య,



సిఐటియు, జిల్లా నాయకులు,ఆటో యూని యన్ నాగిపోగు పెంచలయ్య, విద్యుత్తు కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ సబ్ డివిజన్ నాయకులు, కుమార్ రాజా, వీఆర్‌ఏ సంఘం, నాయ కులు,బి.నాగరాజు, కోడూరు మండల అంగన్వాడీ యూని యన్ నాయకురాలు, వెన్నెల, శిరీష, దుర్గా, ఈశ్వరమ్మ, శోభ, మణిరత్న వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు, బొజ్జ శివయ్య, మాజీ సర్పంచ్‌నారాయణ, జలకమనీ, తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశ సమగ్రాభివృద్ధే వికసిత్ భారత్ లక్ష్యం

- బిజెపి సీనియర్ నాయకులు పులి నరేంద్ర కుమార్ రెడ్డి

**వాల్మీకిపురం,మేజర్‌న్యూస్ :** 2047వ సంవత్సరం నాటికి భారత దేశం అన్నిరంగాలలో అభివృద్ధి చెందడమే వికసిత్ భారత్ లక్ష్యమని భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు పులి నరేంద్ర కుమార్ రెడ్డితెలిపారు.వాల్మీకిపురంమండలభారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం వికసిత్ భారత్ కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా పులి నరేంద్ర కుమార్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశం యొక్క గొప్పతనాన్నిఅంతర్జాతీయస్థాయిలో చాటిచెప్పే విధంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఎన్నో కార్యక్రమాలు చేపడు తున్నారని,అందులో వికసిత భారత్ ముఖ్యమని ఆయన తెలిపారు. అనంతరం మండల ప్రధాన కార్యదర్శి విష్ణు చైతన్య మాట్లాడుతూ మనదేశం అభివృద్ధి చెందడానికి వికసిత్ భారత్ కార్యక్రమం ద్వారా అవసరమైన ప్రణాళికలను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రచిం చారని,అందుకని మనదేశం అభివృద్ధి చెందటానికి దేశంలో యువత, మహిళలు,రైతులు,పేదవారు అనే విభాగాలుగా నిర్ణయించి వారి ద్వారా దేశాన్ని అభివృద్ధి దిశగా అభివృద్ధి ప్రణాళికలు అమలు పరచడం జరుగుతుందన్నారు.ప్రధాని




నరేంద్ర మోడీ నేతృత్వంలో దేశం సర్వతోముఖాభివృద్ధి సాధిస్తోందని కొని యాడారు.ఈ కార్యక్ర మంలో జిల్లా ఎస్టీ సెల్ ప్రెసిడెంట్ మూడే పిల్లస్వామినాయక్, వాల్మీకిపురం మండల అధ్యక్షులు జాకీర్ హుస్సేన్, ప్రధాన కార్యదర్శి విష్ణు చైతన్య,మదనపల్లి రూరల్ అధ్యక్షుడు వెంకటరమణారెడ్డి,రెడ్డి శేఖర్,గౌతమ్ చందు తదితరులు పాల్గొన్నారు.

# అసత్య ఆరోపణలపై ఫిర్యాదు...

**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ :** కేంద్ర, రాష్ట్ర ఎన్డీఏ ప్రభుత్వాలపై అసత్య ఆరోపణలు చేసినసాక్షి, వ్యతిరేక సోషల్ మీడియా, మరో 10 మంది పై కేసులు నమోదు చేయాలని టిడిపి మహిళ నాయకురాలు సిద్దమ్మ, కొటాల శివకుమార్, పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు మ్యూజికల్ శివ, క్లస్టర్ ఇంచార్జ్ కాల నారాయణ పార్లమెంట్ టిడిపి ప్రధాన కార్యదర్శి గుండ్లపల్లి మధు నాయుడు, మాజీ ఉపసర్పంచ్ మణి, టిడిపి గ్రామ కమిటీ కార్యదర్శి లోకేష్ రెడ్డి, జనసేన నాయకుడు ఎద్దుల నరసింహులు తంబళ్లపల్లె పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్, రాష్ట్ర మంత్రులు, ఎన్‌డిఏ నాయకుల పై చేసిన అసత్య ఆరోపణలు ప్రచురించిన సాక్షి దినపత్రిక యాజ మాన్యంపై చర్యలు తీసుకోవాలని స్టేషన్ హౌస్ ఆఫీసర్ నరసింహులు లిఖితపూర్వ ఫిర్యాదు చేశారు.



# ముఖం చాటేసిన వరణ దేవుడు ముందస్తు వర్షాలతో ముప్పు



### వర్షం కోసం ఆకాశం చూస్తున్న రైతంగం ఖరీఫ్‌లో కనుకరించని వానదేవుడు

**వీరబల్లి మేజర్‌న్యూస్ :** ముందు మురిసిన అమ్మ పండుగ ఎరగదు అనే చందంగా వర్షాకాలం రాకముందే ముందస్తు వర్షాలు వచ్చి రైతులను సంతోషపెట్టి చివరకు చాటేయడంతో వర్షాన్ని నమ్ముకొని వ్యవసాయ భూములలో పెట్టుబడులు పెట్టి విత్తనాలు విత్తిన రైతుల విత్తనాలు ఎండిపోతున్నాయి. పెట్టుబడుల కోసం వడ్డీ వ్యాపారులను ఆశ్రయించి వానకాలం ఖరీఫ్ పంటకు సిద్ధమైన రైతులు జూన్ నెల లో రావలసిన నైరుతి రుతుపవనాలు ఈసారి ముందస్తుగా మే నెలలో రోహిణి కార్తిలో ఎండలు రోకళ్ళు పగలగొట్టే కార్తిలో వర్షాలు సమృద్ధిగా రావడంతో రైతాంగం ఆనందంతో వ్యవసాయానికి సిద్ధమయ్యారు. కానీ తీరా చూస్తే ముందస్తు వర్షాలు ముప్పు వాటిల్లి ఇప్పటివరకు వరణ దేవుడు కరుణించకపోవడంతో వేసిన పంటలు ఎండిపోవడం వ్యవసాయ భూములు నెర్రలు భారీ కనిపిస్తున్నాయి. మే నెలలో వర్షం రావడం వల్ల ఖుషి ఖుషీ చెంది రైతులు ముందస్తు వర్షాలకు మోసపోయారు. గత మే నెలలో కురిసిన వర్షాల వల్ల రైతులు జొన్నలు. మొక్కజొన్నలు. కందులు వంటి పంటలను వేశారు. కొంతమంది రైతులు తమ తమ వ్యవసాయ పొలాలు దుక్కి దున్ని విత్తనాలు వేయడానికి ఎదురుచూస్తున్నారు. ఒకపక్క విత్తనాలు విత్తిన రైతులు నష్టపోతు ఆందోళన చెందుతున్న తరుణం లో మిగతా రైతులు విత్తనాలు వేయడానికి సిద్ధమవుతున్న సందర్భంలో వర్షాలు లేక లబోదిపోమంటున్నారు. ఎండాకాలంలో వర్షాకాలం వర్షాకాలంలో ఎండలు తీవ్రంగా కుట్టడం వాతావరణం లో పెను మార్పులు సంభవించాయి. ఉష్ణోగ్రతలు ఈ సంవత్సరం విపరీతంగా పెరగడం మే నెలలో ఉష్ణోగ్రతలకు వర్షాలు రావడం రైతులు అనందం చెంది ఆ తర్వాత ఆందోళన చెందుతున్నారు. వర్షాకాలంలో ఎండలు కొట్టడం వల్ల సీజన్ లో అనేక మార్పులు సంభవించాయి నైరుతి రుతుపవనాలు జూన్ 1 నుంచి సెప్టెంబర్ 30 వరకు అవకాశం ఉన్నపంచిన నైరుతి వరుకు వైనాలు ఈ రాష్ట్రాన్నట్టు లేదని ప్రకటించిన నైరుతి రుతుపవనాలు ఇంకా ఈ రాష్ట్రాన్ని ముట్ట లేదని తెలుస్తుంది. ప్రస్తుత పరిస్థితిని చూస్తే నైరుతి రుతుపవనం ఇంకా ఆగమనం కాలేదని కొంతమంది శాస్త్రవేత్తలు అంటున్నారు. చినుకు జాడ లేక రైతుల చింత చేస్తున్నారు. మృగశిర కార్తి పూర్తిగా వస్తున్నప్పటికీ వరుణ దేవుడు కనికరించడం లేదు. నైరుతి మందగమనం చెందడంతో వర్షాధారంపై ఆధారపడి పంటలు వేసుకున్న రైతులు నట్టేట మునిగారు. గత సంవత్సరం ఇప్పటికే కోటి పది లక్షల ఎకరాలు సాగు చేయగా ఈ సంవత్సరం కోటి పది లక్షల ఎకరాలు మాత్రమే సాగు చేస్తున్నట్లు వ్యవసాయ అధికారులు తెలిపారు. గత సంవత్సరం సాగు విస్తీర్ణం కంటే ఈ సంవత్సరం తగు ముఖం పడుతుందని వ్యవసాయ శాఖ అధికారులు అంటున్నారు. వర్షం కోసం కప్ప పూజలు చేస్తూ మహిళలు. రైతులు, వరణ దేవుని కోసం కరుణించాలని ప్రత్యేక పూజలు చేస్తున్నారు. వాతావరణంలో పెను మార్పులు కారణంగా ఈ సమస్య తలెత్తిందని వాతావరణం లో కొన్నిసార్లు. గంట వివదలోనే వాతావరణం లో మార్పులు వచ్చి కుంభవృష్టి వర్షాలు కూడా వచ్చే అవకాశాలు ఉంటాయని. కుంభవృష్టి వర్షాలు కొన్ని సందర్భాలలో అతలాకుతలం చేస్తాయని ఆకస్మికంగా వచ్చే విపత్తులను అంచనా వేయలేమని శాస్త్రవేత్తలు అంటున్నారు. ఏ క్షణంలోనైనా భారీ వర్షాలు వచ్చే అవకాశాలు కూడా ఉంటాయని వాతావరణం లో గంటకు పెను మార్పులు వస్తున్నాయని అందువల్లనే ఈ సమస్య ఎదురవుతుందని వాతావరణ శాఖ అధికారులు అంటున్నారు. మొత్తం మీద వర్షాకాలం ప్రారంభమై రైతులు విత్తనాలు వేసుకున్నా కూడా వర్షాలు రాకపోవడం ప్రభుత్వం రైతులకు రైతు భరోసా పథకం కింద నిధులు ఇచ్చినకూడాపెట్టుబడులకు సరిపోక వడ్డీ వ్యాపా రస్తులను ఆశ్రయిస్తున్నారని ప్రభుత్వం వెంటనే బ్యాంకుల ద్వారా ఎకరాకు లక్ష రూపాయల పంట రుణాలను మంజూరు చేయించాలని రైతుల డిమాండ్ చేస్తున్నారు. రైతుల పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేయాలని కేవలం ఎన్నికల సందర్భంగా మొక్కుబడిగా రైతు భరోసా ఇచ్చి చేతులు దులుపుకోవడం కంటే ప్రతి ఒక్కరికి రైతు భరోసా పథకం కింద నిధులు విడుదల చేయాలని రైతులు కోరుతున్నారు.

## రాయచోటి రూరల్ సంస్థాగత ఎన్నికల పరిశీలకుడిగా డీసీసీ బ్యాంక్ చైర్మన్



**రాయచోటి టౌన్ మేజర్‌న్యూస్:** రాయచోటి నియోజకవర్గ సంస్థాగత ఎన్నికల పరిశీలకుడిగా ఉమ్మడి కడప జిల్లాడీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి నియమితులయ్యారు. కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం బద్వేల్ పట్టణానికి చెందిన మంచూరు సూర్యనారాయణ రెడ్డి ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. సంస్థాగత ఎన్నికల (అబ్జర్వర్ )పరిశీలకుడిగా అధిష్టానం నియమించిన నేపథ్యంలో రాయచోటి పట్టణంలో శుక్రవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మంచూరు సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలే అధినేత నాయకుడిగా ఎవరు ఉండాలి అనేది పార్టీ కార్యకర్తలే నిర్ణయించుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్న మాటలు గుర్తు చేశారు. పార్టీ కోసం నిరంతరం కష్టపడే నాయకులకు గుర్తింపు నివ్వాలనే తలంపుతో మంచి నిర్ణయం తీసుకొని ప్రతి నియోజకవర్గంలోని మండలాలకు ప్రత్యేక పరిశీలకు లను నియమించి అక్కడి కార్యకర్తల అభిప్రాయాలు తెలుసుకొని సంస్థాగత ఎన్నికలు పారదర్శకంగా జరిగేలా చేశారన్నారు. రాయచోటి నియోజకవర్గం రూరల్‌పరిశీలకులుగా నియమించి నందుకు అధినేత చంద్రబాబు, యువనేత నారా లోకేష్, జిల్లా పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, బద్వేల్ నియోజకవర్గం సమన్వయకర్త రితీష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అధిష్టానం తనపైఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తానన్నారు.రాయచోటిఎమ్మెల్యే రవాణా శాఖమంత్రి రాంప్రసాద్ రెడ్డి సూచనల ప్రకారం రాయచోటి రూరల్ లోని కార్యకర్తల అభిప్రాయాల మేరకు మండల,పట్టణ పార్టీ కమిటీల నియామకాలు చేపడతానన్నారు.




## పార్టీలకు అతీతంగా సీఎం రిలీఫ్ ఫండ్ పంపిణీ

### తంబళ్లపల్లె నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ దాసరపల్లి జయచంద్ర రెడ్డి



**ములకలచెరువు,మేజర్‌న్యూస్:** ములకలచెరువు టీడీపీ కార్యాలయంలో శుక్రవారం తంబళ్లపల్లె నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తంబళ్లపల్లె నియోజకవర్గం చెందిన పలువురు అనారోగ్యానికి గురవడంతో వారి కుటుంబ సభ్యులు సీఎం రిలీఫ్ ఫండ్ నుండి నారా చంద్రబాబు నాయుడు కుటుంబంలో పెద్ద కొడుకుగా ఆదుకుంటానని మాట ఇచ్చిన ప్రకారం తంబళ్లపల్లె నియోజకవర్గంలో చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సీఎం రిలీఫ్ 33 చెక్కులు 25లక్షలు రూపాయలు ఆసుపత్రి ఖర్చుల కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి అందజేశారని తెలిపారు.చరిత్రలో లేని విధంగా పార్టీలకు అతీతంగా సంవత్సర పరిపాలనలో నియోజకవర్గం మొత్తానికి ఇప్పటికీ 300 చెక్కులు పంపిణీ చేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోనికూటమినాయకులు పాల్గొన్నారు.

## రైల్వే కోడూరులో రెవెన్యూ దినోత్సవం

**రైల్వేకోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు మండలం లోని రెవెన్యూ కార్యాలయము నందు రెవెన్యూ దినోత్సవ కార్యక్రమాన్ని తహసిల్దార్ అమర్నాథ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా సర్వో న్నత అధికారి ఆదేశాల మేరకు ప్రతి ఏటా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిటి శ్రీను,ఆర్ఐ లక్ష్మీదేవి,వీఆర్వోలు దర్బార్ భాష, రాముడు, రఘుపతి, సృజన, యోహాను,అరవ వెంకటయ్య, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రపంచ యోగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకుందాం

**సంబేపల్లి మేజర్‌న్యూస్:** ప్రపంచ యోగ దినోత్సవం సందర్భంగా నేడు జరిగే యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల ప్రత్యేక అధికారి డిపిఓ రాధమ్మ ఎంపీడీవో రామచంద్ర తెలిపారు. శుక్రవారం సంబేపల్లి మండలంలోని మండల పరిషత్ కార్యాలయ సభా పవనం నందు యోగాంధ్ర కార్యక్రమం పై సమావేశంఏర్పాటుచేశారు.డిపిఓమాట్లాడుతూ మండల వ్యాప్తంగా 115 మంది యోగా ట్రైనర్లచే ఒక్కొక సచివాలయం వద్ద 150 మంది సభ్యులతో యోగా కార్యక్రమం ఉదయం 6 గంటల నుంచి 8 గంటల వరకు నిర్వహించాలని తెలియజేశారు. యోగ కార్యక్రమం తో సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని తెలిపారు. ప్రతి దినం యోగా చేయడం ద్వారా ఆరోగ్యానికి మంచిది అన్నారు. సమావేశమునకు మండల స్థాయి అధికారులు, సచివాలయ ప్రత్యేక అధికారులు, సచివాలయ సిబ్బంది, వెలుగు,ఉపాధి సిబ్బంది, మెడికల్ సిబ్బంది, యోగా ఆంధ్ర ట్రైనర్స్ హాజరయ్యారు. నేడు శనివారం జూన్ 21 నిర్వహించే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సభ్యులకు తెలియజేశారు.





# విలేఖరులు కావలెను

18 సంవత్సరాలుగా వార్తా ప్రపంచంలో నికార్సైన వార్తలకు వేదికగా నిలిచిన నేటి దినపత్రిక సూర్య పత్రికలో అన్నమయ్య జిల్లాలో ఈ క్రింది మండలాలకు విలేకరులు కావలెను.

నిమ్మనపల్లి, పెద్దమండ్యాం, పీటీఎం, ములకలచెరువు, గుర్రంకొండ, వాయల్పాడు, ఓబులవారిపల్లి, రైల్వే కోడూరు క్రైమ్, మరియు రాయచోటి నియోజకవర్గం లో అన్ని మండలాలకు ఆసక్తి ఉన్న విలేకరులు కావలెను.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్

8897594213, 9515583664

# నియోజకవర్గంలో 7 సమస్యలు కోసం లక్ష సంతకాలు సేకరణ పాల్గొన్న అఖిలపక్ష నాయకులు



రైల్వేకోడూరు మేజర్ న్యూస్ : రైల్వేకోడూరు మండలంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర పిలుపు మేరకు రైల్వేకోడూరు సమగ్ర అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికి లక్ష సంతకాల సేకరణ కార్యక్రమం కోడూరు పట్టణం టోల్గేట్ బస్టాండ్ దగ్గర భారీ ఎత్తున జన సమీకరణతో లక్ష సంతకాల సేకరణ కార్యక్రమంభారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తుమ్మల రాధాకృష్ణ ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమానికి హాజరైన వారు జ్యోతి చిన్నయ్య భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ రైల్వే కోడూరు నియోజకవర్గ కార్యదర్శి కే శాంతయ్య కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఎస్ సుబ్బనరసయ్య సమతా సైనిక దళ్ జిల్లా కార్యదర్శి, పి మల్లికార్జున అంబేద్కర్ సేవాసమితి రాష్ట్ర అధ్యక్షులు. పంది కాళ్ల మణి ,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శిసిగి చెన్నయ్య, సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదరి ృదాసరి జయచంద్ర, ఆర్‌సిపి జిల్లా కార్యదర్శి ఎం జయరామయ్య ,బీకే యం యు రైల్వేకోడూరు ఏరియా కార్యదర్శి,సిపిఐ పార్టీ రైల్వే కోడూరు మండల కార్యదర్శి దార్ల రాజశేఖర్, ఓబులవారిపల్లి మండల కార్యదర్శి చింతలపూరి నాగమ్మ, మహిళా సమైక్య ఓబులవారిపల్లి మండల కార్యదర్శి మడగలం రోజమ్మ,సిపిఐ నాయకులు టి సులోచనమ్మ,ఎం గంగయ్య తదితరులు పాల్గొనడం జరిగినది మూడు రోజులు లక్ష సంతకాల సేకరణ చేసి 23వతేదీసోమవారం ఉదయం 10 గంటలకు రాజంపేట సబ్ కలెక్టర్ కార్యాలయం దగ్గర భారీ ఎత్తున జన సమీకరణతో నిరసన కార్యక్రమం తెలియజేసి రైల్వే కోడూరు నియోజకవర్గం లో సమస్యలు మూతబడ్డ పరిశ్రమలో నూతనపరిశ్రమల ఏర్పాటు, అన్న మయ్య జిల్లా ప్రాజెక్టు సత్వర నిర్మాణం పూర్తి చేయాలి, గాలేరి .నగరి ప్రాజెక్టులకు పూర్తి నిధులు కేటాయించి పూర్తి చేయుట కొరకు ఉద్యాన పంటల ఆధారపడి పరిశ్ర్ామల, అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ప్రత్యేక నిధులు 10.000 కోట్లు కేటాయింపు కొరకు, రైల్వే కోడూరు నుండి వెంకటగిరి రోడ్డు, రైల్వే లైన్లో ఓబులవారి పల్లి నుండి కృష్ణపట్నం, రైల్వేలైన్ లో ప్యాసింజర్ ట్రైన్ కోడూరు నియోజకవర్గంలో మంగంపేట ముగ్గురాయ గనులలో అక్రమ కాంట్రాక్టర్లను రద్దుచేసి ప్రభుత్వం నితిష్ట ప్రణాళిక లక్ష్యంగా సమస్తను కాపాడాలి.ఈ 7 డిమాండ్లు వలన రైల్వే కోడూరు నియోజకవర్గం అభివృద్ధి కొరకుసబ్‌కలెక్టర్‌కివినతిపత్రంఅందజేయడం జరుగు తున్నది ఈ కార్యక్రమానికి నియోజకవర్గం నుండి ప్రజలు అందరూ తరలి రావాలని అందరికీ తెలియజేస్తున్నాము.



## ప్రమాదవశాత్తు మృతి చెందిన రమణకు నివాళులర్పించిన టీడీపీ యువనేత నిశ్చల్ నాగిరెడ్డి

చిన్నమండెం మేజర్ న్యూస్ : మండలంలోని దేవుడు పల్లె గ్రామం, పెట్రోల్ బంక్ గుట్ట కు చెందిన కాల్వ రమణ ప్రమాదవశాత్తు మృతి చెందిన ఘటనపై రాష్ట్ర రవాణా యువజన క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తనయుడు, టీడీపీ యువనేత మండిపల్లి నిశ్చల్ నాగిరెడ్డివిచారం వ్యక్తం చేశారు. మృతునికి నివాళులు అర్పించి, ఆయన కుటుంబాన్ని పరామర్శించారు.

# పనిగంటల పెంపుకు వ్యతిరేకంగా నిరసన

– హాజరైన వివిధ కార్మిక సంఘాల నాయకులు



బి.కొత్తకోట,మేజర్ న్యూస్ : కార్మిక సంఘాల ఐక్య వేదిక పిలుపులో భాగంగా శుక్రవారం బి.కొత్తకోట మండల తహసిల్దార్ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ అనుబంధ సంఘాల కార్మికులతో ధర్నా నిర్వహించారు.అలాగే తహసిల్దారుకి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి ఎస్.సలీం బాషా,తంబళ్లపల్లి నియోజకవర్గ అధ్యక్షులు బి.వేణుగోపాల్ రెడ్డిలు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఉద్యోగుల,కార్మికుల పని గంటల పెంపుని రాష్టస్థాయి ఉద్యోగ కార్మిక సంఘాల ఐక్యవేదిక తీవ్రంగా వ్యతిరేకించిందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులు,కార్మికులు ఇకనుంచి 10 గంటల పనిచేయాలని క్యాబినెట్ తీర్మానం చేసి జీవో జారీ చేయటాన్ని వారు తీవ్రంగా వ్యతిరేకించారు. రాష్టస్థాయి కార్మిక సంఘాలతో ఆ అంశాల పట్ల చర్చించకుండా ఏకపక్ష నిర్ణయాలు సరైంది కాదని తప్పుపట్టారు.ప్రపంచవ్యాప్తంగా కార్మికుల పోరాటాల ఫలితంగానే 8 గంటల పని విధానం అమలులోకి వచ్చిందని గుర్తు చేశారు.8 గంటల పనివిధానం అనేది శాస్త్రీయమైన ఆలోచన విధానమని ప్రభుత్వం పునరాలోచించాల్సిన అవసరం ఉందన్నారు.రోజుకి 24 గంటల్లో 8 గంటల పని,8 గంటల కుటుంబ సేవలు,8 గంటల నిద్ర అనేది ప్రపంచ వ్యాప్తంగా కార్మికులు పోరాడి సాధించిన విజయమని ప్రభుత్వం గుర్తించాలన్నారు.ఏడాది గడిచిన తర్వాత సూపర్ సిక్స్ పథకాలలో ఒకటైన తల్లికి వందనం పథకాన్ని అమలు చేశామని ప్రభుత్వం గొప్పలు చెబుతుందని విమర్శించారు.వాస్తవానికి అర్హులందరికీ అందలేదన్నారు. 12 వేల ఆదాయం పరిమితి పెట్టి,దిగువ ఆదాయం కలిగిన వారికి ఇచ్చామంటున్నారని చెప్పారు.ప్రభుత్వ సర్వే లోపబోయిష్టంగా ఉందని, 12 వేల ఆదాయం ఏపాటిదని,మరలా సర్వే చేసి అర్హులైన వారందరికీ తల్లికి వందనం పథకం అందజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ అనుబంధ సంఘాల నాయకులు కే. బాలకృష్ణ,ఎస్.గఫూర్,సి.కుమార్,ఖాదర్ బాషా,శీనా,అల్లా బకాష్, నరసింహులు,లక్ష్మన్న,విమల,గౌతమి,శంకర,టూ వీలర్ మెకానిక్స్, యూనియన్ నాయకులు అధ్యక్ష,కార్యదర్శులు, మొహమ్మద్,మాలిక్, బాబు,అమీర్,కరీం,సాదిక్,సలీం,సయ్యద్ బాషా పాల్గొన్నారు.

# సోలార్ వినియోగంతో కష్టాలు తీరుతాయి

డిఈఈ గోవింద్ రెడ్డి




తంబళ్లపల్లె,మేజర్‌న్యూస్ : తంబళ్లపల్లె మండలంలోని విద్యుత్ వినియోగదారులు సోలార్ విద్యుత్ వినియోగంతో భవిష్యత్తులో కరెంటు కష్టాలు తీరుతాయని విద్యుత్ శాఖ డి ఈ ఈ గోవింద్ రెడ్డి సూచించారు. శుక్రవారం విద్యుత్ వినియోగదారుల సమీక్షలో ఆయన మాట్లాడుతూ సోలార్ విద్యుత్తు వినియోగంతో గుజరాత్ రాష్టం లో కరెంటు కష్టాలు తప్పడంతోపాటు అదనపు విద్యుత్తు తో ఆర్థిక లబ్ధి పొందినట్లు చెప్పారు. ఇదే స్ఫూర్తితో ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర విద్యుత్ వినియోగదారుల కోసంసూర్యఘర్ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని ప్రతి వినియోగదారుడు తమ ఇంటిపై సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసుకొని విద్యుత్ ఆదా తో పాటు ఆదనపు ఆదాయం పొందాలని సూచించారు. సోలార్ విద్యుత్తు వాడకంలో తొలుత విద్యుత్ శాఖ ఉద్యోగులు, ప్రభుత్వఉద్యోగులు స్ఫూర్తిగా నిలవాలన్నారు. సోలార్ విద్యుత్తు వలన ప్రతి ఇంటికి నిరంతర విద్యుత్తు తో పాటు సదరు కంపెనీ రెండు మాసాలకు ఒకసారి అదనపు విద్యుత్తుకు డబ్బు చెల్లింపుతో పాటు ఐదేళ్ల వరకు ఉచిత రిపేర్లు భరిస్తుందన్నారు. భవిష్యత్తులో నీరు, బొగ్గు తో ఉత్పత్తి అయ్యే విద్యుత్తు ఖర్చు ఎక్కువ అవుతుందని ప్రకృతి వనరులలో భాగంగా సోలార్ విద్యుత్తు వినియోగంపైదృష్టి సారించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఈ సురేంద్ర, ఏవో థామస్ రాజా, ఎంఈఓ త్యాగరాజు, సబ్ ఇంజనీర్ శేషుబాబు, ఎల్ఐ లు భాస్కర్, నాగరాజు,లైన్మెన్లుఅప్పిరెడ్డి, శంకర, సిబ్బంది అమీన్, ఇంతియాజ్, శ్రీకాంత్, నాగేంద్ర, భాస్కర్ సబ్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రత్యేక నిధులు ప్రకటించాలి

– మదనపల్లె నుండి నిమ్మనపల్లె,రామసముద్రం డబుల్ రోడ్డు వేయాలి – సంతకాల సేకరణ చేస్తున్న సిపిఐ నాయకులు



మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ : అన్నమయ్య జిల్లా సమగ్రాభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని,జిల్లాలో పెండింగులో ఉన్న నీటిపారుదల ప్రాజెక్టులను పూర్తి చేయాలని,మదనపల్లి నియోజకవర్గంకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సిపిఐ ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు క్రిష్ణప్ప,సాంబశివ,నియోజకవ్గ కార్యదర్శి కె.మురళి మాట్లాడుతూ ఈ జిల్లాలో అన్నమయ్య ప్రాజెక్ట్ తెగిపోయి ఐదు సంవత్సరాలు అవుతుందని,పింఛా ప్రాజెక్టుకు సరైన మంˇమ్మత్తులు చేపట్టలేదని,హంద్రీ–నీవా పనులు నాలుగు దశాబ్దాల గడిచిన పూర్తి కాలేదని,మదనపల్లి ప్రజలు దాహార్తిని తీర్చడానికి నిర్మిం చిన చిప్పిలి సమ్మర్ స్టోరేజ్ పనులు పూర్తి కాలేదని అన్నారు.కూటమి ప్రభుత్వం కడప నుండి రాయచోటి మదనపల్లి మీదుగా బెంగళూరుకు రైల్వే లైన్ నిర్మిస్తామని,మదనపల్లి జిల్లా కేంద్రంగా ప్రకటిస్తామని,బీటీ కళాశాలనుయూనివర్సిటీగాచేస్తామని,టమోటాఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేస్తామని వాగ్దానం చేశారు.ఎన్నికల్లో స్థానిక ఎమ్మెల్యే అభ్యర్థులు ప్రధానంగా మదనపల్లి నుండి రామసముద్రం,నిమ్మనపల్లి రోడ్డును డబుల్ రోడ్డు చేస్తామని ప్రజల ఓట్లను పొందుతూ గెలిచిన తర్వాత ఏ ఒక్క ఎమ్మెల్యే కూడా నిమ్మనపల్లి,రామసముద్రం రోడ్డు విషయాన్ని పట్టించుకున్న పాపాన పోలేదన్నారు.ఈ సమస్యల పరిష్కారం కోసం సిపిఐ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా ఈనెల 23వ తేదీన సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు మరియు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిం చబోతున్నామని,ఈ ఆందోళన కార్యక్రమానికి ప్రజలు మరియు ప్రజా సంఘాలు,ప్రతిపక్ష పార్టీలు,అభివృద్ధినిఆకాంక్షించేప్రతిఒక్కరూఈఆందోళన కార్యక్రమంలో భాగస్వాములు కావాలని,ఈ ఆందోళన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలనికోరారు.ఈకార్యక్రమంలోసిపిఐనాయకులు దేవా, తిరుమల, ముబారక్,చలపతి నాయుడు ,జానికమ్మ,ఇంద్రాణి పాల్గొన్నారు.

# సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి

డాక్టర్, శ్రీనివాసులు రెడ్డి

సిద్ధవటం మేజర్‌న్యూస్ : సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని, పీకొత్తపల్లి, ప్రైమరీ హెల్త్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాసులరెడ్డి తెలిపారు. మండలంలోని సంటిగారిపల్లె గ్రామం లో శుక్రవారం 104, వైద్య శిబిరం ఏర్పాటుచేసి సీజన్ వ్యాధుల పట్ల గ్రామస్తులు అప్రమత్తమై తగు జాగ్రత్తలు తీసుకోవాలి అని తెలిపారు ఈ సందర్భంగా వైద్యాధికారి శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూవాతావరణ పెనుమార్పుల వల్ల సీజన్ వ్యాధులు జలుబు, దగ్గు, జ్వరము వ్యాపించే అవకాశం ఉందని గ్రామంలో అపరిశుభ్రత లేకుండా చూడాలని దోమల నివారణ కొరకు పరిసర ప్రాంతాల్లో నీరు నిలువ లేకుండా చూడాలని, తెలిపారు వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు



# బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ధ్వంసం చేసిన కుల ఉన్మాదులను గుర్తించి అరెస్ట్ చేయాలి

**కేవి పల్లి మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ విగ్రహం ధ్వంసం చేసిన కుల ఉన్మాదాలను గుర్తించి వెంటనే అరెస్ట్ చేయాలని భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలకుంట శ్రీనివాసులు డిమాండ్ చేశారు. ఈయన నేడు స్థానిక బాస్ కార్యాలయం నందు పాత్రికేయులతో మాట్లాడుతూ కె. వి పల్లి మండలం, గర్నిమిట్ట పంచాయతీ ,మల్లారపు వాండ్ల పల్లె సమీపంలో నల్లగుట్ట క్రాస్ వద్ద గత ప్రభుత్వంలో దళితులకు ఇండ్ల నిర్మాణం కొరకు హౌసింగ్ కాలనీ ఏర్పాటు చేయడంతో కొంతమంది దళితులు ఇంటి నిర్మాణం కోసం పునాదులు వేసి ఆ కాలనీ ఆవరణంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని పెట్టి గత మూడు సంవత్సరాల నుంచి అంబేద్కర్ జయంతి, వర్ధంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించేవారు అని,18-6-2025 తేదీ అనగా బుధవారం రాత్రి గుర్తుతెలియని కుల ఉన్మాదులు అంబేద్కర్ విగ్రహం ధ్వంసం చేయడం చాలా బాధాకరం విషయమని, గతంలో కూడా కె.వి పల్లి మండల కేంద్రంలో ఉన్న డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ విగ్రహం చూపుడువేలును కొంతమంది దండగలు ధ్వంసం చేసిన సందర్భాలు ఉన్నాయని భారతదేశంలో ఉన్నటువంటి ఎస్సీ ,ఎస్టీ, బీసీ ,మైనార్టీ వర్గాల ప్రజలు అభివృద్ధికి నోచుకోక వివక్షత గురవుతున్న సందర్భంలో డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ తన బిడ్డల ప్రాణాలను సైతం లెక్కచేయకుండా బహుజనుల కోసం భారత రాజ్యాంగాన్ని రాయడంతోనే ఈ దేశంలో అన్ని వర్గాల ప్రజలు స్వేచ్ఛ, సౌభ్రాతత్వం, సమానత్వంతో రాజ్యాంగ పలాలు అనుభవి స్తున్నారని, ఎస్సీ



,ఎస్టీ ,బీసీ, మైనార్టీలు, మహిళలు నేడు సర్పంచ్ స్థాయి నుంచి ముఖ్యమంత్రి ప్రధానమంత్రి, రాష్ట్రపతి పదవుల్లో ఉన్నారంటే దానికి ప్రధాన కారణం భారత రాజ్యాంగమేనని కాబట్టి ప్రభుత్వ అధికారులు నల్లగుట్ట క్రాస్ లో ఆరాధ్య దైవం లిరాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ విగ్రహం ధ్వంసం చేసిన కుల ఉన్మాదులను త్వరగా గుర్తించి అరెస్ట్ చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అదేవిధంగా ప్రభుత్వ అధికార యంత్రాంగం ధ్వంసమైన అంబేద్కర్ విగ్రహం స్థానంలో కొత్త అంబేద్కర్ విగ్రహాన్ని పునఃప్రతిష్టించాలని లేనిపక్షంలో త్వరలో రాష్ట్రస్థాయిలో ఉన్న కుల సంఘాల నాయకులతో సంప్రదించి చలో కె. వి. పల్లి పిలుపునిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాస్ నాయకులు ముల్లంగి కృష్ణయ్య, గుండ్లూరు రవీంద్ర,ముల్లంగి గురవయ్య, సతీష్ తదితరులు పాల్గొన్నారు.